VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
AAERI
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 4 సంచిక: 163, పేజీలు - 08
మంగళవారం, అక్టోబర్ 22, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

తెలంగాణ పోలీసులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

- వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- ఎస్ఐ, సీఐ స్థాయి అధికారికి రూ. 1.25 కోట్ల పరిహారం
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు
- ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామన్న సీఎం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కోట్ల మంది ప్రజలు హాయిగా నిద్రపోతున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే శాంతి భద్రతలు కీలకమైన అంశమని గుర్తు చేశారు. శాంతిభద్రతలు లేని ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకురారని గుర్తు చేశారు.

తెలంగాణలో పోలీసులు అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతున్నారు కాని శాంతి భద్రతల్లో రాజీ పడటం లేదని అభినందించారు.

పోలీసు అమరుల కుటుంబాలకు ఇచ్చే పరిహారం పెంపు

హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని కల్పిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన అధికారులను గుర్తు చేసుకోవడం స్ఫూర్తిదాయకమని తెలిపారు. అందుకే ఇప్పటి వరకు అమరులకు ఇస్తున్న పరిహారం పెంచుతున్నట్టు వెల్లడించారు. కానిస్టేబుల్,

2లో..

సరిహద్దు వివాదంలో
భారత్-చైనా కీలక ఒప్పందం
- బలగాల ఉపసంహరణపై నిర్ణయం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గత కొన్నేళ్లుగా సరిహద్దుల్లో భారత్ చైనా మధ్య కొనసాగుతున్న వివాదం పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. రెండు దేశాలు సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించగా వెనక్కి తీసుకునేందుకు భారత్, చైనా ఒక ఒప్పందానికి వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. అదే సమయంలో వాస్తవాధీన రేఖ - ఎల్ఏసీ వెంట పెట్రోలింగ్‌ను మళ్లీ ప్రారంభించేందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి మిస్రీ వెల్లడించారు. ఈ పురోగతితో సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ, 2020లో గల్వాన్ లోయలో తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులు కాస్త శాంతించినట్లు కనిపిస్తోంది. అయితే ఇప్పటికే ఎన్నో దఫాలుగా భారత్, చైనా సైనిక ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిపిన చర్చలు సఫలం అయినట్లే తెలుస్తోంది. భారత్-చైనా సరిహద్దులో వాస్తవాధీన రేఖ వెంబడి కొన్నేళ్లుగా సాగుతున్న వివాదంలో భాగంగా బలగాల ఉపసంహరణకు సంబంధించి రెండు దేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయని వాస్తవాధీన రేఖ వెంట పెట్రోలింగ్‌ను మళ్లీ మొదలుపెట్టేందుకు అంగీకరించాయని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. అయితే మంగళ, బుధవారాల్లో రష్యాలో జరగనున్న బ్రిక్స్ 16వ

2లో..

దీపావళి నుంచి ఏపీలో కొత్త పథకం ప్రారంభం
- మహిళలకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్

అమరావతి (ప్రశ్న న్యూస్) సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ దీపావళి నుంచి మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు మహిళలకు సీఎం చంద్రబాబు సోమవారం గుడ్ న్యూస్ చెప్పారు. ఈ నెల 31 నుంచి దీపావళి సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ప్రకటించారు. ఈ నెల 24 నుంచి బుకింగ్ ఏర్పాట్లు చేయాలని 31 నుంచి గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్ధిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీ జమ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్పీజీ కనెక్షన్ కలిగి అర్హత గల ప్రతీ కుటుంబానికి ఈ పథకం వర్తింపచేయాలని స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్, హిందూస్థాన్ పెట్రోలియం

కార్పొరేషన్ ప్రతినిధులతో సీఎం సమీక్షించారు. పథకం అమలు, విధి విధానాలపై సమీక్షించారు. సమావేశంలో తొలుత పౌర సరఫరాల శాఖ కార్యదర్శి పథకానికి సంబంధించి పీపీటీ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 కాగా కేంద్రం ప్రతి సిలిండర్‌కు రూ.25 సబ్సిడీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రతీ సిలిండర్ ధర రూ.851గా ఉందని వివరించారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ల

2లో..

బీఆర్ఎస్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్న రేవంత్ రెడ్డి
- అన్ని లెక్కలు బయటపెట్టిన హరీష్ రావు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఉద్యోగాల విషయంలో సీఎం రేవంత్ తీరు, 2వ ప్రపంచ యుద్ధ సమయంలో హిట్లర్ ప్రచార శాఖ మంత్రిగా పని చేసిన గోబెల్స్ తీరును మించిపోయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి తప్పుడు ప్రకటన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

బీఆర్ఎస్ భర్తీ చేసిన పోస్టులు ఇవే

బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో 1 లక్షా 61వేల పోస్టులు భర్తీ చేసిన మాట వాస్తవం కాదా? అని హరీష్ రావు ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఒక్క పోలీసు శాఖలోనే 30,731 ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 16,337 పోస్టులను గుర్తించి, నోటిఫికేషన్ జారీ చేసి, రాత పరీక్ష, ఫిజికల్ టెస్టులు నిర్వహించి, సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నియామక పత్రాలు ఇచ్చేందుకు అడ్డంకిగా మారిందని తెలిపారు. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఆ ఉద్యోగాలను తామే భర్తీ చేసినట్లు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఉన్న పోలీసులకు ఈ వాస్తవం తెలియదనుకున్నావా

2లో..

ఇతర రాష్ట్రాలతో కాదు..
దేశాలతోనే మాకు పోటీ

- ఢిల్లీలో ఐసీఈఏ సమావేశం
- హాజరైన ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్
- ఏపీని ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చే చర్యలపై వివరణ

న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఉద్యోగాల కల్పన, నైపుణ్య శిక్షణే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కేంద్ర మంత్రి, సెంట్రల్ స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో భేటీ అయ్యారు. స్కిల్ సెన్సెస్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర పెద్దలు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ

2లో..

పట్టణాలకూ నక్షా పటాలు
- గృహాలు, ఆస్తుల గుర్తింపు - ముందుగా ఈ టౌన్లలోనే

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సాగు భూములకు నక్షా పటాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భూములకు సరిహద్దులు, దారులు, బావులు, సర్వేనెంబర్లు ఇలా సమాచారం అంతా ఆ నక్షా పటాల్లో ఉంటుంది. నక్షా పటాల ఆధారంగానే సాగు భూముల సర్వే నిర్వహిస్తుంటారు. సాగు భూములకు ఉన్నట్లుగానే పట్టణాలకు సైతం నక్షా పటాలు రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాయి. అందులో భాగంగా పైలట్ సర్వే చేపట్టాయి. దేశవ్యాప్తంగా 100 పట్టణాల్లో నక్షా పటాలు రూపొందించేందుకు

2లో..

తెలంగాణలో
విద్యుత్ ఛార్జీల పెంపు.?
- ఇక సామాన్యుల జేబులకు చిల్లులే.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ వాసులకు వరుసగా గుడ్ న్యూసులు చెప్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు బ్యాడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణలో విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు డిస్కంలు కసరత్తు షురూ చేశాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గానూ తెలంగాణలో రూ.1200 కోట్ల మేర విద్యుత్ ఛార్జీల పెంపునకు ప్రభుత్వ అనుమతి కోరుతూ డిస్కంలు ప్రతిపాదనలు పంపాయి. హైటెన్షన్ కేటగిరీ విద్యుత్ ఛార్జీల పెంపు లోటెన్షన్ ఛార్జీల పెంపు పేరుతో డిస్కంలు ప్రతిపాదలు పంపించటం గమనార్హం. హైటెన్షన్ కేటగిరీకి ఛార్జీల పెంపుతో రూ.700 కోట్లు ఫిక్స్‌డ్ ఛార్జీల పెంపుతో రూ.100 కోట్లు కలిపి మొత్తం రూ.800 కోట్ల భారం ప్రజలపై పడనుంది. ఇదిలా ఉంటే మరో రూ.400 కోట్లను లోటెన్షన్ కేటగిరి విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిక్స్‌డ్ ఛార్జీల పెంపుతో రాబట్టుకోనున్నట్టు ప్రతిపాదనల్లో డిస్కంలు పేర్కొన్నాయి. డిస్కంలు ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలను బట్టి చూస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ త్వరలోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం లేకపోలేదు. ఒకవేళ రేవంత్ రెడ్డి సర్కార్ డిస్కంలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే విద్యుత్ ఛార్జీలు పెరిగి సామాన్యుల జేబులకు చిల్లులు పడటం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో తెలంగాణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగి ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంగా ఇప్పుడు విద్యుత్ ఛార్జీల పెంపు గుదిబండగా మారనుంది. అయితే విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజలపై కోట్ల రూపాయల భారం మోపాలని

2లో..

సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచే అనేక చర్యలు

- అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని వ్యాఖ్య
- దేశంలోనే ఏపీ పోలీస్‌కు ప్రత్యేక బ్రాండ్ ఉందన్న చంద్రబాబు
- పోలీసులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని ప్రశంస

2లో..

తెలంగాణ పోలీసులకు రేవంత్ సర్కార్ శుభవార్త
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి శంకుస్థాపన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పోలీసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ వినిపించింది. పోలీసుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు "యంగ్ ఇండియా పోలీస్ స్కూల్" ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన

2లో..



రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీన్మార్ మల్లన్న పోరాటం
- బీసీ సంఘాలతో కలిసి గవర్నర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఓవైపు హైడ్రా, మరోవైపు మూసీ ప్రాజెక్టు రాజకీయ ప్రకంపనలు రేపుతున్న క్రమంలోనే ఇప్పుడు గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నేపథ్యంలో జీవో నెంబర్ 29 రద్దు చేయాలంటూ చెలరేగిన వివాదం తెలంగాణ పాలిటిక్స్‌లో కీలక

2లో..

ప్రజాప్రశ్న

తెలంగాణ పోలీసులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

ఏఎస్సై అమరుడైతే ఆ వ్యక్తి కుటుంబాని కోటి రూపాయల పరిహారం ఇస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎస్సై, సీఐ కుటుంబాలకు కోటి 25 లక్షల రూపాయలు, డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు కోటి 50 లక్షలు రూపాయలు, ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్ల రూపాయల పరిహారం ఇస్తామని పేర్కొన్నారు.

పోలీసుల పిల్లల కోసం ప్రత్యేక స్కూల్

పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు రేవంత్ రెడ్డి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ని 50 ఎకరాల్లో ప్రారంభించబోతున్నామని హామీ ఇచ్చారు. విద్యతోపాటు స్పోర్ట్స్, గేమ్స్‌ను ఇందులో ప్రవేశపెడతామన్నారు. పోలీసు పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఒక్క శాతం కూడా తప్పు జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలని హితవుపలికారు. సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్‌గా అవకాశం ఇచ్చామని గుర్తు చేశారు.

దేశానికే ఆదర్శం

కె ఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి వందల మంది విధి నిర్వహణలో అమరులై స్ఫూర్తిగా నిలిచారని అన్నారు రేవంత్. అలాంటి వారందరికీ ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్టు వెల్లడించారు. నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారని వారి ఎదుర్కోవడంలో కూడా తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని కితాబు ఇచ్చారు. సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలని సూచించారు రేవంత్. సైబర్ క్రైమ్స్‌లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు, క్షణికమైన వాటి కోసం ఈ వలలో పడుతున్నారని తెలిపారు. సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అభినందించారని గుర్తు చేశారు.

డ్రగ్స్ కంట్రోల్‌పై ఫోకస్

తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు రేవంత్. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని తీసుకువస్తున్నారని తెలిపారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేసి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు సీఎం.

ట్రాఫిక్ నియంత్రణకు ఏఐ వాడకం

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు సీఎం. ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ఉపయోగించాలన్నారు. భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరాలపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటారన్నారు. ముత్యాలమ్మ గుడి ఘటన ఆందోళనకరమన్న రేవంత్ వెంటనే నేరస్తులను అరెస్టు చేసి ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలు ఇచ్చామన్నారు. నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని రేవంత్ విమర్శించారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయకచవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని కితాబు ఇచ్చారు. జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదని... శాంతిభద్రతలు బాధ్యతగా భావించి పని చేస్తున్నారని ప్రశంసించారు.

బాధితులకే ఫ్రెండ్లీ, నేరస్తులకు కాదు

ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐలుగా చేరారని గుర్తు చేశారు. గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్‌లో చేరుతున్నారని అభినందించారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలని సూచించారు. క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దన్న ఆయన కఠినంగా ఉండాలి హితవుపలికారు. బాధితులతోనే ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. పోలీసులపైన తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు రేవంత్. ఆత్మగౌరవంతో బతుకుదామని పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పనిచేయాలని ఛీత్కరించుకునే పనులు జోలికి వెళ్లొద్దని సూచించారు. ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలన్న రేవంత్.. ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.

సరిహద్దు వివాదంలో భారత్-చైనా కీలక ఒప్పందం

శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెళ్లనున్న వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.అనేక వారాలుగా జరుపుతున్న చర్చల్లో కీలక పురోగతి చోటు చేసుకుందని భారత్-చైనా సరిహద్దులో వాస్తవాధీన రేఖ వెంబడి పెట్రోలింగ్ పునఃప్రారంభంపై ఇరు దేశాల ఒక ఒప్పందానికి వచ్చాయని మిస్రీ తెలిపారు. దీంతో సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ, 2020లో తలెత్తిన ఉద్రిక్తతల పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రష్యా బ్రిక్స్ సదస్సులో భారత ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు ఉంటాయా అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పిన మిస్రీ ప్రస్తుతం భారత్-చైనా మధ్య దౌత్య, సైనిక మార్గాల్లో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ ద్వైపాక్షిక చర్చలకు సంబంధించి సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలిస్తున్నట్లు వివరించారు. 2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకున్న ఘర్షణ తర్వాత భారత్-చైనా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే సరిహద్దుల వెంబడి ఇరువైపులా భారీగా బలగాలను మోహరించాయి. ఇక దాదాపు 68వేల మంది సైన్యాన్ని భారత్ సరిహద్దుకు పంపించింది. సరిహద్దుల్లో డ్రాగన్ సైన్యం ఏదైనా కవ్వింపులకు పాల్పడితే దానికి దీటుగా స్పందించేందుకు ఇండియన్ ఆర్మీ అన్నివిధాలా సిద్ధమైంది. అయితే ఆర్మీ కమాండర్ స్థాయిలో గత కొన్నేళ్లుగా చర్చలు జరుగుతూనే ఉండగా తాజాగా కీలక పురోగతి కనిపించింది.

బీఆర్ఎస్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్న రేవంత్ రెడ్డి

అని సీఎం రేవంత్ ను ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి సీటు స్థాయిని తగ్గించవద్దు రేవంత్

'90 రోజుల్లో మొత్తం 30వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నావు రేవంత్ రెడ్డి. వంద సార్లు చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజమైపోవు. ఉద్యోగాల గురించి ఫైనాన్స్ శాఖ నుంచి వివరాలు తెప్పించుకుని చూడు. అబద్దాలు ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి సీటు స్థాయిని తగ్గించవద్దు. నువ్వు చెబుతున్న 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది అప్పటి సీఎం కేసీఆర్, హాల్ టికెట్లు ఇచ్చింది మేమే, పరీక్ష నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వం, ఫలితాలు ఇచ్చింది కేసీఆర్. దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయిన నోటిఫికేషన్లకు కేవలం నియామకపత్రాలు ఇచ్చి డబ్బా కొట్టుకుంటున్నావు రేవంత్. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మే రోజులు పోయాయి. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. గడువు ముగుస్తోంది కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మొండి చేయి చూపిన మీ వైఖరిని రాష్ట్ర యువత మర్చిపోదు.

అభ్యర్థులపై వివక్ష చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ముఖ్యంగా గ్రూప్1 పోస్టుల భర్తీ విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై వివక్ష చూపిన మిమ్మల్ని తెలంగాణ సమాజం క్షమించదు. భవిష్యత్ ప్రభుత్వ ఉద్యోగులను లాఠీలతో కొట్టారు. అక్రమంగా అరెస్టులు చేసి అర్ధరాత్రి పోలీసు స్టేషన్లలో ఉంచిన మిమ్మల్ని ఎవరు ఉపేక్షించరని తెలుసుకో. ఉద్యోగాల ఆశ చూపి మోసం చేసి అధికారంలోకి వచ్చారు. మోసపోయిన విద్యార్థులు, నిరుద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెబుతారు' అని హరీష్ రావు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

తెలంగాణ పోలీసులకు రేవంత్ సర్కార్ శుభవార్త

విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ స్థాపనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని పోలీసు అమరవీరులతో పాటు, ప్రస్తుతం విధుల్లో ఉన్న పోలీసులు, ఇతర యూనిఫాం సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన సిబ్బంది పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో చదువును అందించేలా పాఠశాలను సిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర హెూంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్త సోమవారం(అక్టోబర్ 21న) రోజున జీవో జారీ చేశారు. అయితే ఈ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనాన్ని నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో స్థలాన్ని కూడా కేటాయించారు. అంతేకాకుండా మంచిరేవులలో నిర్మించబోయే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. భవన నమూనా చిత్రాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతి కుమారి, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అమరుల పిల్లలతో పాటు సర్వీసులో ఉన్న పోలీసులు, ఫైర్, ఎక్సైజ్ లాంటి వివిధ రకాల సిబ్బంది పిల్లలకు ఈ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అడ్మిషన్లు కల్పించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పాఠశాల ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను తీసుకోవాలని డీజీపీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

దీపావళి నుంచి ఏపీలో కొత్త పథకం ప్రారంభం

పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2,684 కోట్ల భారం పడనుందని ఐదేళ్లకు రూ.13,423 కోట్ల భారం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రతీ 4 నెలల వ్యవధిలో

మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీపం పథకం మరో గొప్ప ముందడుగు అని సీఎం చంద్రబాబు తెలిపారు. 'ఈ దీపావళి పండుగతో ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది. ఆర్థిక సమస్యలున్నా పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు అమల్లో వెనుకడుగు వేయడం లేదు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. లబ్ధిదారులు ప్రతి 4 నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తాం. మహిళలకు ఇంటి ఖర్చులు తగ్గించాలనే ఉద్దేశంతోనే ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చాం. ఇప్పుడు ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ద్వారా మహిళలకు ఎంతో మేలు కలుగుతుంది. వంట గ్యాస్ కోసం వెచ్చించే ఖర్చును ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. పేదల జీవన ప్రమాణం పెంచడంలో ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయి.' అని సీఎం పేర్కొన్నారు.

ఉచిత ఇసుకపై కీలక ఆదేశాలు

మరోవైపు, ఉచిత ఇసుకపైనా సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉచిత ఇసుక విధానంపై సోమవారం సమీక్షించిన ఆయన రాష్ట్రంలోని ఇసుకను పొరుగు రాష్ట్రాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు మార్గాల్లో తరలింపు అధికంగా జరుగుతోందని ఆయా మార్గాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై సామాన్యులు సైతం ఫిర్యాదు చేసేలా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ఇసుక తీసుకెళ్లేవారు గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేయించాలన్నారు. రీచ్‌ల్లో తవ్వకాలు, లోడింగ్ ప్రైవేట్‌కు అప్పగింతపై ఆలోచన చేయాలని అన్నారు.

పట్టణాలకూ నక్షా పటాలు

కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెలాఖరున నిధులు విడుదల చేసింది. తెలంగాణలో ఎనిమిది పట్టణాలను పైలట్ ప్రాజెక్టు కింద నక్షా పటాలు రూపొందించేందుకు ఎంపిక చేశారు. ఈ పట్టణాల్లో సమగ్ర సర్వే నిర్వహించి... పట్టణాంలోని గృహాలు, ఆస్తులకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలతో పటాలు తయారు చేయనున్నారు. సర్వే ఆఫ్ ఇండియా, మున్సిపల్, భూమి కొలతలు-దస్త్రాల నిర్వహణ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో సంయుక్తంగా ఈ పైలట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్షా) కింద పట్టణాలకు నక్షాలను రూపొందించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత తెలంగాణలో ఎంపిక చేసిన పట్టణాలైన మిర్యాలగూడ, జగిత్యాల, మణుగూరు, జడ్చర్ల, కొడంగల్, వర్ధన్నపేట, హుస్నాబాద్, మహబూబాబాద్‌లలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సర్వే ఆఫ్ ఇండియా డ్రోన్ల సాయంతో ఫోటోలు తీస్తారు. అనంతరం వాటి పరిశీలన పూర్తి చేసి క్షేత్రస్థాయిలో సర్వే చేపడతారు. అందులో భాగంగా పట్టణాల్లోని ప్రతి ఇంటిని, ఆస్తిని పక్కాగా సర్వే చేయనున్నారు. అక్షాంశాలు, రేఖాంశాలతో ఆస్తుల హద్దులను గుర్తించనున్నారు. అనంతరం వాటి విస్తీర్ణాలను డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత ప్రతి ఇల్లు లేదా ఆస్తికి ప్రాపర్టీ కార్డులను మంజూరు చేయనున్నారు. ఈ కార్డుల వల్ల ఇప్పటివరకు సరైన ఆధారాలు లేని ఆస్తులు, ఇళ్ల విలువ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వమే హద్దులతో కూడిన కార్డులు అందించడం వల్ల ఆస్తులపై బ్యాంకు లోన్లు పొందే అవకాశం కలుగుతుంది. బస్తీలు, కాలనీలు, మురికివాడల్లో చిన్న చిన్న ఇండ్లు, స్థలాలకూ సైతం పక్కాగా పటాలు రూపొందిచనున్నారు. ఇక ఈ నక్షా సర్వేతో ప్రభుత్వ స్థలాలు, డ్రైనేజీ నాలాలు, చెత్త డంపింగ్ కేంద్రాలు, నీటి వనరుల విస్తీర్ణాల కొలతలు పక్కాగా తేలనున్నాయి. సర్వే ఆధారంగా వాటికి హద్దుల సైతం గుర్తించనున్నారు. ఆయా ప్రాంతాల్లో ఆక్రమణలూ కూడా తేలనున్నాయి. డిసెంబరు నాటికి పైలట్ సర్వే పూర్తి చేసే అవకాశాలున్నాయని సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మ్తొత్తంగా 142 పట్టణాల్లో నక్షా సర్వే చేపట్టాలన్న ప్రణాళిక ఉందని చెప్పారు.

ఇతర రాష్ట్రాలతో కాదు.. దేశాలతోనే మాకు పోటీ

ఇచ్చారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కేవలం ఇతర రాష్ట్రాలతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా తాము పోటీ పడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఇండియన్ సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు.

ఈ సమావేశానికి ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మహీంద్ర అధ్యక్షత వహించారు. ఏపీని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి చేపడుతున్న చర్యలు, రాష్ట్రంలో నెలకొన్నఅనుకూలతలపై పరిశ్రమదారులకు లోకేష్ వివరించారు. దేశంలో పేరెన్నికగన్న పరిశ్రమదారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని, తరచూ వారితో సమావేశమై పరిశ్రమదారులకు ఎదురయ్యే విధానపరమైన సమస్యలు, సవాళ్లను అధిగమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సాధించడంలో ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ పరిశ్రమదారుల కోసం టైలర్ మేడ్ పాలసీలను రూపొందిస్తామని అన్నారు.

ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాల అమలు

ఏపీలో ఇప్పుడు దేశంలోనే అత్యంత సులభతరమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీలను అమలు చేస్తోందని లోకేశ్ తెలిపారు. అన్ని రకాల పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. 'పరిశ్రమలకు వేగవంతమైన అనుమతుల కోసం ఈడీబీని పునరుద్ధరించాం, సరైన ప్రాతిపాదనలతో వచ్చే వారికి తగిన ప్రోత్సాహకాలను అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఏపీని ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పవర్ హౌస్‌గా మార్చడంపై దృష్టి సారించాం. ముఖ్యంగా విశాఖపట్నాన్ని ఐటీ పవర్ హౌస్‌గా, అంతర్జాతీయ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయంతో ఉన్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ, డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.' అని పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తిరుపతి

తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి పరిశ్రమదారులు సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ అన్నారు. 'ఇప్పటికే ప్రపంచంలో పేరెన్నికగన్న డిక్సన్, డైకిన్, టీసీఎల్ కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటు చేశాయి. అనంతపురంలో కియా మోటార్స్ ఇప్పటికే పని చేస్తోంది. అనంతపురం, కర్నూలు జిల్లాలను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, ఈవీ కీలక కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. అమెరికాలో వాషింగ్టన్ మాదిరిగా ఏపీ పరిపాలన కేంద్రం అమరావతిని తీర్చిదిద్దడంపై మా ప్రభుత్వం దృష్టి సారించింది.' అని వివరించారు.

భారత్‌లో మొబైల్ తయారీ రంగ అభివృద్ధికి గల అవకాశాలు, అందులో పీఎల్ఐ పాత్రపై గణాంకాలతో సహా పరిశ్రమదారులు మంత్రి లోకేశ్‌కు వివరించారు. దేశవ్యాప్తంగా ఏసీ తయారీ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, వాటి అవసరం పెరుగుతోందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో మహిళా శ్రామిక శక్తి పాత్ర, ప్రాథమిక సమస్యలను కూడా మంత్రికి తెలియజేశారు. అన్ని విధాలా అనువైన వాతావరణంతో వ్యూహాత్మక పెట్టుబడి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని రాష్ట్ర అభివృద్ధికి మీ వంతు, సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేశ్ వారికి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపు.?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. డిస్కంలు పంపించిన విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించాలని కోరుతూ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను బీఆర్ఎస్ నేతలు కోరారు.

మరోవైపు ఒకేసారి ప్రజలపై ఇంత భారం మోపడం దారుణమని కేటీఆర్ తన వాదన వినిపించారు. సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు అన్నీ సంక్షోభంలో కూరుకుపోయాయని కేటీఆర్ ఆరోపించారు. పారిశ్రామిక రంగానికి చెందిన అన్ని కేటగిరీలకు ఒకే ధర నిర్ణయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని దీని వల్ల ఎంఎస్‌ఎంఈలపై తీవ్ర భారం పడనుంది. ఫిక్స్‌డ్ ఛార్జీల పేరుతో గృహ వినియోగదారులపై భారం మోపటం సరికాదని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర విద్యుత్ సంస్థలు దాఖలు చేసిన 9 పిటిషన్లపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేపట్టింది. మండలి ఛైర్మన్ శ్రీరంగారావుతో పాటు సభ్యులైన ఎండీ మనోహర్ రాజు, కృష్ణయ్య పదవీకాలం అక్టోబర్ 29వ తేదీతో ముగియనుంది.

దీంతో వాళ్ల పదవీకాలం ముగిసేలోపే ఈఆర్సీ కీలక నిర్ణయాలు తీసుకుంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే డిస్కంల ప్రతిపాదనలకు రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే మాత్రం నవంబర్ ఒకటో తారీఖు నుంచే ఛార్జీల మోత మోగే అవకాశం ఉంది.

రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీన్మార్ మల్లన్న పోరాటం

పరిణామాలకు దారి తీస్తోంది. నిన్నటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై విపక్ష పార్టీలే వ్యతిరేక గళం వినిపించగా ఇప్పుడు సొంత పార్టీ నేతలు కూడా దిక్కార స్వరం వినిపిస్తున్నారు. అందులో ప్రధానంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ రేవంత్ రెడ్డి సర్కార్‌పై పోరాటానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ తీరుపై బహిరంగంగానే వ్యతిరేక కామెంట్లు చేస్తున్న తీన్మార్ మల్లన్న ఇప్పుడు ఏకంగా గవర్నర్‌కు ఫిర్యాదు కూడా చేయటం సర్వత్రా చర్చనీయాశంగా మారింది. సోమవారం (అక్టోబర్ 21న) రోజున రాజ్ భవన్‌లో బీసీ సంఘం ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో అన్ని పార్టీల్లోని బీసీ సంఘాల నాయకులు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జోవో 29 విషయంలో ప్రభుత్వ తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన తీన్మార్ మల్లన్న జీవో 29 వద్దని చెబుతున్నా అదే జీవో ప్రకారం ప్రభుత్వం గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తోందని మండిపడ్డారు. తన అంచనా ప్రకారం గ్రూప్ -1 పరీక్షలు ముందుకు వెళ్లే పరిస్థితి లేదని అటూ ఇటు తిరిగి చివరకు ఎక్కడి నుంచి ప్రారంభమైందో అక్కడికే వచ్చి చేరుకునేలా కనిపిస్తోందంటూ అభిప్రాయపడ్డారు.తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయం, ఈడబ్ల్యూఎస్ కోటా ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కాల్సిన కోటాను పట్టపగలే అగ్రవర్ణాలకు అప్పజెప్పుతున్న విధానాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని తీన్మార్ మల్లన్న తెలిపారు. గతంలోనే ఈ సమస్యను గవర్నర్‌కు వివరించినట్టు తెలిపిన మల్లన్న మరోసారి కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ మేరకు గవర్నర్ కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. పదే పదే పరీక్షలు వాయిదా పడటం వల్ల అభ్యర్థుల మనోధైర్యం దెబ్బతింటోందని చెప్పుకొచ్చారు తీన్మార్ మల్లన్న కోర్టు కేసుల పరిష్కారం తర్వాతే పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో కేవలం 3 శాతం ఉన్న అగ్రవర్ణాల ప్రజల కోసం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని మల్లన్న పేర్కొన్నారు. ఈ విషయంపై తాను ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డికి 3 సార్లు, గవర్నర్‌కు 2 సార్లు వినతిపత్రం అందజేసినట్టు చెప్పుకొచ్చారు. ఇక్కడితో ఆగకుండా.. అవకాశం ఉన్న ప్రతిచోటా రిప్రజెంటేషన్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే బీసీలమంతా ఏకమయ్యామని చెప్పుకొచ్చిన తీన్మార్ మల్లన్న తమ ఆవేదనను పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ముందుకు వెళ్తామంటే అది రాజకీయ సమాధికి నాంది పలుకుకుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తన నాయకుడు రాహుల్ గాంధీ ఆశయాలను తెలంగాణలో నెరవేర్చబోతున్నామని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఆశయాలకు విరుద్ధంగా ప్రభుత్వం పని చేసినా లేక ప్రభుత్వంలోని ఎవరూ అలా చేసినా తామంతా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాహుల్ గాంధీ తలదించుకునే పనులు ఎవరు చేసినా అంగీకరించబోమని చెప్పుకొచ్చారు. ఓవైపు రాహుల్ గాంధీనే జనాభా దామాషా రిజర్వేషన్లు ఉండాలని చెబుతుంటే ఇక్కడ అలా జరగడం లేదని అసహనం వ్యక్తం చేశారు తీన్మార్ మల్లన్న. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోమన్నారు. గవర్నర్ చర్యలు తీసుకుంటామని నమ్ముతున్నట్టు తీన్మార్ మల్లన్న ఆకాంక్షించారు.

సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచే అనేక చర్యలు

అమరావతి (ప్రశ్న న్యూస్) పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అన్ని శాఖల కంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని అన్నారు. దేశంలోనే ఏపీ పోలీస్‌కు ప్రత్యేక బ్రాండ్ ఉందన్న చంద్రబాబు తాను సీఎంగా ఉన్న ప్రతిసారీ పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచే అనేక చర్యలు చేపట్టానని తెలిపారు. ఏ ప్రగతికైనా పోలీసులే కీలకమని చెప్పారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఇలా ప్రజాసేవ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. పోలీసుల సంక్షేమం కూటమి ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించామన్నారు. 2014-2019లో పోలీసు శాఖకు రూ.600 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60 కోట్లు, కొత్తగా వాహనాల కోసం రూ.150 కోట్లు, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలుకు రూ.27 కోట్లు, పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20 కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించామన్న సీఎం దిశ పేరుతో వాహనాలకు రూ.16 కోట్లు పెండింగ్ పెడితే వాటిని కూడా చెల్లించినట్టు వివరించారు.

ప్రభుత్వం సరఫరా చేస్తున్న వస్తువుల తోటి అందలం ఎక్కుతున్న వలస వ్యాపారులు

మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని పరిధిలోని కూరగాయల మార్కెట్ సముదాయంలో నిత్యవసర వస్తువులు అమ్ముకుంటూ తనిఖీ బృందాలకు దొరకకుండా అధికారుల కన్నులుగప్పి ఉల్లిగడ్డల ,ఎల్లిగడ్డల సాటు మాటున గుట్కాలను అక్రమ రవాణా చేస్తూ కోట్లకు పడగలెత్తుతు, అక్రమార్జన ధ్యేయంగా కోట్లు గడిస్తున్న వలసవాదులు మంథనిలో యాదృచ్ఛికంగా వ్యాపారం చేస్తున్న దానికి సంబంధించిన జిల్లా యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తే సామాన్య జనం దూరాలవాట్లకు బానిసలై వాళ్ళ బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటునారు .నిషేధ వ్యాపారంపై కొరడా ఝులిపించే అధికారులే కరువైనారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ఈ నిషేధతా గుట్కాలపై దృష్టి పెట్టి తనిఖీలు నిర్వహిస్తే యువత సన్మార్గంలో ప్రయాణిస్తుందని ప్రజలు కోరుతున్నారు . పెద్దపెల్లి జిల్లాలోని మారుమూల మంథని ప్రాంతంలో క్షణిక సుఖాలకు అలవాటు పడి యువత ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలై పాన్ పరాకు, గుట్కాలు, అంబార్లు ,మాణిక్చందులు, విమల్లు, ఇంకెన్నో ఇలాంటి నిషేధ వస్తువులను వ్యాపారం చేసుకుంటూ దర్జాగా ధనార్జన ధ్యేయంగా శ్రమ లేకుండా అక్రమ వ్యాపారంతోని కోట్లు సంపాదించుకుంటూ ప్రభుత్వాలకు వ్యాపారులు కొమ్ము కాస్తున్నారు . రెక్కాడితేనే డొక్కానిండని మారుమూల పేద ప్రజలు ఈ జిల్లాలో కాయ కష్టం చేసి బ్రతుకు జీవుడా అంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్న తరుణంలో అనేక ఇలాంటి వ్యాపారాలతో ఆర్థిక సంక్షోభంలో నెట్టబడుతున ప్రజల బాగోగులను ఇప్పటికైనా జిల్లా పరిపాలన అధికారి వైద్యము, ఆరోగ్యము, విద్య, నైపుణ్యాల పైన దృష్టి సాదించి జిల్లా పురాభివృద్ధికై పాటుపడాలని జిల్లాను మూడు పువ్వుల ఆరుకాయలుగా తరతరాలుగా జిల్లాను ప్రగతి పదములో నడిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఇద్దరు రెవెన్యూ డివిజన్ అధికారులు, 14 మంది తహసీల్దారులు, 14 మంది ఎంపీడీవోలు,14 మంది ఎస్సైలు, సిఐలు సుమారుగా ఏడుగురు జిల్లా డీసీపీలు, ఏసీపీలు, కమిషనర్ ఉన్నప్పటికీ కూడా యువత చెడు మార్గంలో ఎందుకు ప్రయాణిస్తుంది ఎందుకు బానిసలు అవుతున్నారు పర్యవేక్షణలోపమా యంత్రాంగం ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే నెలసరి వేతనాలు తీసుకుంటూ ఇలాంటి నిషేధ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారా? ప్రజల బాగోగుల కోసం పనిచేస్తున్నారా? ప్రజల ప్రగతి తోటి హెూదాలు పథకాలు లభ్యమవుతుంటే ప్రజల బాగోవులు పట్టింపు లేదా జిల్లాను ప్రగతి మార్గంలో నడిపించాలంటే శాంతి భద్రతల అధికారులతో సమన్వయము ఏర్పరచుకొని ముందుకు వెళ్ళవలసిన బాధ్యత ఎంతైనా అధికారుల పైన ఉన్నది అభివృద్ధి కోసం పరిపాలన సౌలభ్యం కోసం విద్య వైద్య ఆరోగ్య శాంతి భద్రతలు ఇంకా ప్రభుత్వ, ప్రభుత్వ ఇతర ఇంకెన్నో సంస్థల్లో పనిచేస్తున్నప్పటికీ నెలసరి జీతాలు ఫస్ట్ తారీకున రాకపోతే ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాంటి వ్యసనాలకు బానిసలై యువత తన బంగారు భవిష్యత్తును కుక్కలు చింపిన ఇస్తారు లాగా తమ జీవితాలు కనుమరుగైపోతుంటే వాళ్ళ జీవితాలను రక్షించే యంత్రాంగం కరువైపోయింది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం కళ్ళు తెరిచి ఇలాంటి వారిపై ఉక్కు పాదం మోపితే తప్ప ప్రజల జీవితాల మెరుగై బాగుపడతాయని ప్రజలు కోరుకుంటున్నారు.

అవినీతి అధికారి ప్రభు వినయ్‌ని కాపాడుతున్నదెవరు.?

- ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా, చర్యలు తీసుకోవటానికి భయమెందుకు.?
- అక్రమార్కులకు సహకరిస్తున్న ఎక్సైజ్ కమిషనర్ - ఆమ్యామ్యాలు తీసుకున్నారా...లాలూచీ పడ్డారా?
- రేపటిలోగా అతడిని సస్పెండ్ చేయాలి - లేనిపక్షంలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తామన్న రాచాల యుగంధర్ గౌడ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా కూడా అతడిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. సోమవారం నాంపల్లి లోని ఆబ్కారి భవన్ ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్ మరియు ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేసి 17 రోజులైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా అతడిని ఎందుకు కాపాడుతున్నారో అర్ధం కావడం లేదన్నారు.సర్వీస్ రిజిస్టరులో పదవ తరగతి సర్టిఫికేట్ ప్రకారం పుట్టినతేదీ 06.06.1964 వుందని, ఆధార్ కార్డులో మాత్రం ఉద్దేశపూర్వకంగానే తేది 06.06.1969 కి మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ తతంగమంతా ప్రస్తుత ఎక్సైజ్ కమిషనర్ సహకారంతోనే జరిగిన్నట్టు తెలుస్తుందన్నారు.ప్రభు వినయ్ బిసి కులంలో పుట్టి క్రిస్టియనుగా మారి ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని, ఆ తరువాత క్రిస్టియానిటి మతం తీసుకున్న వారు తమ తమ కులానికి వెళ్ళటానికి అవకాశం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఘర్ వాపసి స్కీం కింద బిసి కులంలోకి వెళ్లకుండా నిభందనలకు విరుద్ధంగా ఎస్సిగా మార్చుకుని, నిజమైన ఎస్సీ సోదరులకు అన్యాయం చేశాడన్న అరోపణలు కూడా అతనిపై ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి విధుల్లో చేరాక అతడి కులం మార్చుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు.రేపటిలోగా అతనిని సస్పెండ్ చేయడంతో పాటు ఒక నిజ నిర్ధారణ కమిటీ వేసి అతడి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో ఎల్లుండి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తామని, అప్పుడు ఆయనతో పాటు ఆయనకు సహకరించిన వారి బండారం మొత్తం బట్టబయలు అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు బడే సాబ్, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, సాయిబాబా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్‌లో దర్గా వద్ద ప్రార్ధనలు

- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు

కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ గౌతంనగర్ పరిధిలోని శోభనా కాలనీలో ఉన్న అరబ్బా బాబా సందల్ కార్యక్రమంలో భాగంగా జరిగిన స్థానిక శోభన కాలనీలో ఉన్న దర్గా వద్ద చాదర్ వేసి జండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆరబ్బా బాబా దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, నాగార్జున కాలనీలో సందల్ కార్యక్రమంలో నసీరుద్దీన్, సలావుద్దీన్, ఇమ్రాన్, అబ్దుల్ మాలిక్, మంచి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీయల్ అసోసియేషన్ గెలుపొందిన ఉపేందర్ రెడ్డి ప్యానెల్ ను సభ్యుల సన్మానం

కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని మైక్రో ఇండస్ట్రీయల్ అసోసియేషన్ గీతానగర్ - రావల్ కోల్ కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా విజయం సాధించిన కల్లు ఉపేందర్ రెడ్డి ప్యానెల్ ను సన్మానించి పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాందూరి నరేందర్ ఆచార్య అభినందించి శుభాకాంక్షలు, ఇందులో ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ట్రెజర్ కె సంతష్, జె చంద్రపాల్, రాజిరెడ్డి, రాజు, సతీష్, విశ్వనాథ్, రేణు ఉన్నారు.

శాంతి భద్రతల సేవా దృక్పథానికి మంథని పోలీసు అధికారులు నిదర్శనం.

మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మంథని కేంద్రంగా ఎంతోమంది పోలీస్ అధికారులు పనిచేసిన అవార్డులు రివార్డులు అందుకున్నప్పటికీ కూడా వారి సేవలను ప్రభుత్వాలు గుర్తించి అక్టోబర్ 21ని పోలీస్ అమరవీరుల సంస్కరణ సభను విజయవంతంగా ప్రభుత్వ అధికార లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు లాంఛనాలతో పోలీస్ అమరవీరుల సంస్కరణ సభను నిర్వహించడం సేవ చేస్తున్న పోలీస్ అధికారులకు హర్షించదాయకమైన విశేషం అట్లాగనే శాంతి భద్రతల సేవలో అమరులైన పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రజా పాలన ప్రభుత్వం అవార్డులు ప్రకటించడం సేవా తత్పరతకు నిదర్శనంలో మంథని సీఐ ఎస్ఐ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో బాలానగర్ తన నివాసం ఉంటున్న మహ్మద్ తౌఫిక్ హుస్సేన్ (42) గత కొంతకాలంగా మనిషిక వ్యాధితో బాధపడుతున్నాడు. కాగా అతని మానసిక పరిస్థితి సరిగా లేక ఇంటి వద్ద నుండి గురువారం బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు పరిసరాల్లో, తెలిసిన వారివద్ద విచారించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచార తెలిసిన వారు ఫోన్ నంబర్ లో 8712663201 సంప్రదించాలని సూచించారు.

శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలించిన ఇంచార్జి చంద్రశేఖరరెడ్డి

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) పరిపాలనాంశాలలో భాగంగా ఇంచార్జి కార్యనిర్వహణాధికారి ఇ. చంద్రశేఖరరెడ్డి ఏనుగుల చెరువు, పంచమఠాలు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా క్షేత్ర సుందరీకరణలో భాగంగా ఏనుగుల చెరువు ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అలాగే ఏనుగుల చెరువు నందు బోటింగ్ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని సూచించారు.అలాగే మఠాల ప్రాంగణాల చుట్టూ పచ్చదనాన్ని (ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగ్) అభివృద్ధి చేయాలన్నారు. ఈ వర్షకాలం పూర్తయ్యేలోగా పనులన్ని పూర్తి చేయాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. అనంతరం పంచమఠాలన్నింటిని ఒకేసారి దర్శించుకునేందుకు వీలుగా అన్నిమఠాలను కలుపుతూ (ఒకే సర్క్యూట్గా) ఏక రహదారిని నిర్మించే పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.భక్తుల సౌకర్యార్థం మరిన్ని ఎ.టీ.ఎం లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా గంగాసదన్ సమీపంలో ఉన్న స్థలంలో ఏ.టి.ఎం. నిర్వహణ పనులు ప్రారంభించబడ్డాయి. అదేవిధంగా స్వర్ణరథం కోసం గంగాధర మండపం సమీపంలో ప్రత్యేక రథశాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాబోయే మహాశివరాత్రిని దృష్టిలో ఉంచుకుని సిద్ధిరామప్ప కాంప్లెక్సు - ఆర్టీసి బస్టాండ్ మధ్యలో ఉన్న ఖాళీస్థలంలో శౌచాలయాలను వీలైనంత త్వరగా నిర్మింపజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు (ఐ/సి) పి. వి. సుబ్బారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ అకస్మిక తనిఖీలు

హైదరాబాద్ గార్బేజ్ వాల్నరేబుల్ పాయింట్(జి వి పి) ఫ్రీ సర్కిల్ గా కృషి చేయాలని అధికారులను కమిషనర్ ఇలాంబరితి ఆదేశించారు. కే బి అర్ పార్కు, రోడ్డు నంబర్35, శ్రీరామ్ నగర్, యూసుఫ్ గూడా సర్కిల్ లో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తో కలిసి శానిటేషన్ పని తీరు పై ఆకస్మికంగా తనిఖీ చేసారు. జి వి పి రహిత సర్కిల్ గా తీర్చి దిద్దేందుకు ముందు స్వచ్ఛ ఆటోల చే 100 శాతం కాలనిలో ఇంటింటి కి చెత్త సేకరణ చేయాలని కమిషనర్ ఏ ఏం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. . శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. యూసుఫ్ గూడా యస్ సిటి పి పరిశీలించి రోజు వారీగాఎప్పటి కప్పుడు చెత్త లేకుండా రోజు కు సుమారు 25 టన్నుల కేపాసిటి వాహనాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి. సహాయ వైద్య అధికారి భార్గవ్ నారాయణ తదితరులు ఉన్నారు. శ్రీరామ్ నగర్ బస్తీ, రోడ్డు నంబర్ 35 జి వి పి లను సకాలంలో ఎత్తి వేయడం తో ప్రతి రోజు కూడా జి వి పి మయానికి ఎత్తి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ కే బి అర్ పార్కు వద్ద విద్యుత్ దీపాల ఆన్ ఆఫ్ స్విచ్ పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా విధి దీపాలు రాత్రి సమయంలో వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎంవీఏ కూటమిలో విబేధాలు

ముంబై : మహారాష్ట్రలో ఎన్నికల వేడి మరింత రాజుకుంది. అయినప్పటికి మహా వికాస్ అఘాడి కూటమిలో సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు.. కాంగ్రెస్, శివసేన ఉద్దవ్ వర్గం మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు ముందుకుసాగడం లేదు. దీంతో ఉద్దవ్ ఠాక్రే తన నివాసంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ అగ్రనేతలంతా హాజరయ్యారు. ఎన్నికలకు సంబంధించి ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పీసీసీ చీఫ్ నానా పటోలే చర్చల్లో పాల్గొంటే తాము బాయ్‌కాట్ చేస్తామని ఉద్దవ్ వర్గం ఇప్పటికే ప్రకటించింది. ఈ రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం, పలు విషయాలపై క్లారిటీ కోసం.. శరద్ పవార్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది.. విపక్ష కూటమిలో విభేదాలను పరిష్కరించడానికి శరద్ పవార్ మధ్యవర్తిత్వం వహించనున్నట్లు పేర్కొంటున్నారు.మహా వికాస్ అఘాడి కూటమికి సంబంధించి 200 సీట్లపై ఏకాభిప్రాయం కుదిరిందని న్సీపీ నేత శరద్‌పవార్ ప్రకటించారు. కాని వాస్తవ పరిస్థితి అలా కన్పించడం లేదు. శివసేన ఉద్దవ్ వర్గం కీలక నేత సంజయ్ రౌత్ తీరుపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉద్దవ్ ఠాక్రేను సంజయ్ రౌత్ కంట్రోల్ చేస్తున్నారని, పొత్తు చర్చలు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోలే తీవ్ర ఆరోపణలు చేశారు. అయినప్పటికి ఉద్దవ్ పార్టీ అంతర్గత వ్యవహారంలో తాము జోక్యం చేసుకోమన్నారు. అయితే పైకి మాత్రం తమ కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని ఉద్దవ్ వర్గం నేతలు చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీ కూడా మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి ఢిల్లీలో సీఈసీ సమావేశం సోమవారం జరుగుతుంది. అభ్యర్ధుల ఎంపికపై ఈ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. రెండు రోజుల్లో అభ్యర్ధులను ప్రకటిస్తామని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జ్ రమేశ్ చెన్నితల తెలిపారు. అయితే ఎన్ని సీట్లలో పార్టీ పోటీ చేస్తుందన్న విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో తీవ్ర నిరాశలో ఉన్న కాంగ్రెస్ నేతలు అక్కడ చేసిన పొరపాట్లను మహారాష్ట్రలో రిపీట్ కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటుతో పాటు , పార్టీ అంతర్గత కలహాలపై ఎటువంటి కామెంట్స్ చేయరాదని ఇప్పటికే కాంగ్రెస్ నేతలకు కాంగ్రెస్ హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చింది 99 మంది అభ్యర్ధులతో బీజేపీ తొలి జాబితా మహా వికాస్ అఘాడి కూటమి ఇంకా సీట్లను ఖరారు చేయలేదు. కాని అభ్యర్ధులను ప్రకటించడంలో బీజేపీ అందరికంటే ముందుంది. 99 మంది అభ్యర్ధులతో బీజేపీ తొలి జాబితా విడుదల చేసింది. నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ సీటు నుంచి డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పోటీ చేస్తున్నారు. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భావన్‌కులే కామ్తి సీటు నుంచి పోటీ చేస్తున్నారు.

బయో టాయిలెట్ వాహనం

బీభత్సం.. గోడ, గేటు ధ్వంసం

హైదరాబాద్ హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ కళాశాల వద్ద బయో టాయిలెట్ బస్సు బీభత్సం సృష్టించింది. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థుల కోసం బయో టాయిలెట్ బస్సు ఏర్పాటు చేసారు. డ్రైవర్ అ జాగ్రత్తతో బస్సు నడపడం వల్ల కాలేజ్ గోడ మరియు గేటు ధ్వంసం అయ్యాయి.

యాదాద్రిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే రీల్స్

యాదాద్రి తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పరిసరాల్లో.. బీఆర్ఎస పాడి కౌశిక్ రెడ్డి రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తీవ్ర దుమారం రేపుతుంది. ఇటీవల ఆయన కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం.. దేవాలయ చుట్టూరా ఉన్న మండపాల దగ్గర నడుస్తూ.. మండపం చుట్టూరా తిరుగుతూ రీల్స్ చేసి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసుకున్నారు. దేవాలయాల్లో రీల్స్ చేయడంపై హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై యాదాద్రి దేవాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజావాణికి పోటెత్తిన నగరవాసులు

హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ గా నగరవాసులు తరలివచ్చారు. సర్కిల్, జోనల్ ఆఫీస్ లలో పరిష్కారం కానీ తమ సమస్యలకు జీహెచ్ఎసిహెడ్ ఆఫీస్ లో పరిష్కారం దొరుకుతుందని క్యూ కట్టారు. జీహెచ్ఎం చసి కమిషనర్ ఇలంబర్తి నగరవాసుల నుంచి వినతులను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు.

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సుభాన్.

కమాన్ పూర్ : విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన మహనీయుడు అబ్దుల్ సుభాన్ అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎన్నికల సమయంలో తాడిచెర్ల మండలం కొయ్యూరు మండలంలో 1993 జూన్ 14 ఎడ్లపల్లి వైపు ట్రాక్టర్ పై వెళు తుండగా నక్సల్స్ పేల్చిన బాంబ్ బ్లాస్టింగ్ లో అబ్దుల్ సుభాన్ అసువులు బాసాడు. పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా దీంతో

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ముందు గల దివంగత ఎస్సై ఎం ఏ సుభాన్ విగ్రహానికి కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తో పాటు ఏ. ఎస్. ఐ బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది అలాగే అమరవీరుడు సుభాన్ కుటుంబ సభ్యులు ఇర్ఫాన్, అంజుమ్, అర్షియా, అఫ్రా లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టీఎస్ అభ్యర్ధి వంగ మహేందర్ రెడ్డిని గెలిపించండి

-పిఆర్టియు టీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్

మంథని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టీఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ని గెలిపించాలని పిఆర్టియు టీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ఉపాధ్యాయులను కోరారు. సోమవారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పిఆర్టియు టీఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కర్రు సురేష్ మాట్లడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల అందరు ఉపాధ్యాయులు ఓటరు నమోదు చేసుకోవాలని ,53 ఏళ్లుగా ఉపాధ్యాయులకు అనేక జిఓ లు తెచ్చి ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న పిఆర్టియు టీఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మంథని మండల అధ్యక్షులు దొంతుల కుమార్, ఉపాధ్యక్షులు ఉమా మహేష్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు పరంజ్యోతి ,వరలక్ష్మి, మాధవి, భరత్ రెడ్డి, శేషాద్రి ,శ్రీకాంత్, విజయ్ కుమార్ ,కేశవులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌కు మోదీ నిర్దేశం..

కాకినాడ : దేశంలో ఒకే ఒక్క ఎన్నికలు తేవాలన్నది మోడీ టార్గెట్. కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టిన మోడీ.. ఎన్నికల నిర్వహణలో సంస్కరణలు తీసుకురావాలని భావిస్తున్నారు. అందుకు వ్యతిరేక కూటమి అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఎన్డీఏ భాగస్వామి పక్షాలు మాత్రం ఆహ్వానిస్తున్నాయి. మోడీ అనుకున్నట్టు జరిగితే ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా మారనున్నాయిఏపీలో కూటమి నేతల స్వరం మారుతోంది. వారి నోట ఎన్నికల మాట వినిపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సమాయత్తం అవుతున్న వేళ.. ఏపీలో కూటమి పార్టీల నేతలు సైతం అందుకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. తిరుగులేని విజయం సాధించింది. 175 అసెంబ్లీ సీట్లకు గాను.. ఏకంగా 164 స్థానాలతో సత్తా చాటింది. వైసీపీ 11 స్థానాలకే పరిమితం అయ్యింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి.. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో టిడిపి భాగస్వామి అయింది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొలువుదీరి నాలుగు నెలలు అవుతోంది. కానీ కేంద్రం మాత్రం ఈసారి జమిలికి సిద్ధపడుతోంది. లోక్సభ తో పాటు అన్నిరాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి అత్యున్నత కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికలు కూడా ఇచ్చేసింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దీనికి ఆమోదం ముద్ర వేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే ఇండియా కూటమి వ్యతిరేకిస్తుండగా.. భాగస్వామ్య పార్టీలుగా ఉన్న టిడిపి ఆహ్వానించింది. చంద్రబాబు సైతం మద్దతు తెలిపారు.అయితే కేంద్ర చర్యలతో ఇప్పుడు ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని అంచనా వేస్తున్న విపక్ష నేత జగన్ పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఎన్నికలు తప్పకుండా వస్తాయని భావిస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వైసీపీకి ఇది మంచి తరుణం అని భావిస్తున్నారు. మళ్లీ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. పార్టీ బలోపేతం పై పూర్తి దృష్టి పెట్టారు. నాలుగు నెలల పాలనలో టిడిపి కూటమి సర్కార్ విఫలమైందని ఆరోపిస్తున్నారు.అయితే జమిలి ఎన్నికల విషయంలో చంద్రబాబు కేంద్రపెద్దలకు పూర్తి మద్దతు ప్రకటించారు. హర్యానాలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశ అనంతరం సైతం ఇదే విషయం చెప్పుకొచ్చారు. నిన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగిన సమావేశంలో సైతం ముందస్తు ఎన్నికల ప్రస్తావన ఎక్కువగా తీసుకొచ్చారు. ప్రధాని మోదీ గెలుపు ఫార్ములాను ప్రస్తావించారు. గుజరాత్ లో వరుసగా బిజెపి గెలిచిన వైనాన్ని వివరించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి కొద్దికాలం పాటు ముందుకు సాగితేనే రాష్ట్ర ప్రయోజనాలు సాధ్యమని తేల్చి చెప్పారు. అందుకే మిగతా రెండు పార్టీలతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అయితే అదే సమయంలో పవన్ సైతం కేంద్ర పెద్దల ఎన్నికల నిర్వహణకు మద్దతు తెలిపారు. ప్రధాని మోదీ ఆయనకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికైతే మోదీ సూచనతో చంద్రబాబు, పవన్ రాజకీయ ఆట ప్రారంభించారు. ఎంతవరకు తీసుకెళ్తారో చూడాలి.

ఆమె దూకుడే.... బలం.. బలహీనత

కర్నూలు : తండ్రి, తల్లి వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆ మహిళా నేత పొలిటికల్ స్టైలే వేరు. ఏ విషయంలో అయినా..ఎంత పెద్దోళ్లు అయినా నో కాంప్రమైజ్. తేడా వస్తే దగ్గరి బంధువులతో కూడా గొడవ పడకుండా ఉండరు భూమా అఖిలప్రియ. తండ్రి మరణం తర్వాత మంత్రి అయిన భూమా అఖిల ప్రియ..2019 ఎన్నికల్లో ఓడిపోయారు.అయినా తగ్గలేదు. హైదరాబాద్‌లో తన భూముల విషయంలో దూకుడుగా వెళ్లి..చివరకు జైలుకు కూడా వెళ్లారు. తర్వాత తన తండ్రికి ప్రాణమిత్రుడిగా ఉన్న ఏవీ సుబ్బారెడ్డితోనూ గొడవ పడ్డారు. ఇంత జరిగినా ఆమె మొన్నటి ఎన్నికల్లో మళ్లీ గెలిచారు. అయితే మంత్రి పదవి మాత్రం దక్కించుకోలేకపోయారు. ఇలా దూకుడే అఖిలప్రియ బలం, బలహీనత అయిపోయాయి.లేటెస్ట్‌గా మేనమామ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డితో కయ్యానికి దిగి హాట్ టాపిక్‌గా నిలిచారు. ఉన్నట్లుండి నంద్యాలలోని విజయడైరీకి వెళ్లారు భూమా అఖిలప్రియ. అక్కడ చైర్మన్ ఛాంబర్‌లో మాజీ సీఎం జగన్ ఫోటో చూసి అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. చంద్రబాబు ఫోటో లేకపోవడం ఏంటంటూ హల్‌చల్ చేశారు.

విజయ డైరీ ఛైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి కుర్చీలో కూర్చోవడంతో మరింత వివాదం అయింది. దీంతో ౼ం జగన్మోహన్‌రెడ్డి అఖిలప్రియకు ఫోన్ చేసి తన కుర్చీలో కూర్చోవడానికి నువేవరంటూ ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాలడైరీ సాక్షిగా మామ, కోడలు సవాలు చేసుకున్నారు. మీ కుటుంబం కోసం ప్రాణాలు అడ్డుపెట్టి రాజకీయం చేసింది గుర్తులేదా.. నీ రౌడీయిజం ఏమైనా ఉంటే ఆళ్లగడ్డలో చూయించుకో నంద్యాలలో కాందటూ జగన్మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదంటూ ప్రతి సవాల్ చేశారు.విజయడైరీ ఛైర్మన్ ఛాంబర్‌లో మాజీ సీఎం జగన్ చిత్రపటం ఉండటం చూసి ఎమ్మెల్యే అఖిలప్రియ డైరెక్టర్‌ను నిలదీశారు. ఛాంబర్‌లోని జగన్ ఫోటను తొలగించి సీఎం చంద్రబాబు ఫోటోను స్వయంగా ఎమ్మెల్యే అఖిలప్రియ ఏర్పాటు చేశారు. ఇలా కొత్త రచ్చకు దారితీశారు. అయితే అఖిలప్రియ తన తమ్ముడ్ని విజయడైరీ డైరెక్టర్ చేసేందుకు కొత్త రాజకీయాలకు తెరలేపారని మండిపడ్డారు ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి.ఇలా వివాదం ఏదైనా ఆమె మార్క్ రాజకీయమే వేరుగా ఉంటుంది. అయితే ఆమె దూకుడు వైఖరిపై విమర్శలు కూడా ఉన్నాయి. అనవసరంగా ఎవరినీ పడితే వాళ్లను గెలుకుతారని..ఎస్వీ ఫ్యామిలీతో గొడవ పడటం ఏంటన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సొంత నియోజకవర్గం ఆళ్లగడ్డను కాదని నంద్యాలకు వచ్చి పరిస్థితులను డిస్ట్రబ్ చేయాల్సిన పనేముందన్న చర్చ జరుగుతోందితండ్రి భూమా నాగిరెడ్డి వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన అఖిలప్రియ..తండ్రికి భిన్నంగా రాజకీయాలు చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ప్రత్యర్థి అన్నవాళ్లతోనే నాగిరెడ్డి గొడవ పడేవారని.. భూమా శోభానాగిరెడ్డి అయితే అందరితో మంచి రిలేషన్ మెయింటెన్ చేసేవారని అంటున్నారు. కానీ అఖిలప్రియ మాత్రం తండ్రి, తల్లికి భిన్నంగా తన ఫ్యామిలీకి దగ్గరగా ఉన్నవాళ్లను దూరం చేసుకుంటున్నారన్న చర్చ ఆళ్లగడ్డ, నంద్యాల ప్రజల్లో జరుగుతోంది.రాజకీయాల్లో దూకుడు మంచిదే కానీ..ఆ దూకుడు వల్లే అందరినీ దూరం చేసుకోవడం మాత్రం భవిష్యత్‌కు సరైంది కాదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె తీరును కాస్త మార్చుకుంటే రాజకీయంగా ఇంకా నిలదొక్కుకునే అవకాశం ఉందంటున్నారు. ఏదిఏమైనా అఖిలప్రియ తీరు మాత్రం కాస్త చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు.

నాలుగు నెలల పాలన పై ప్రోగ్రెస్ రిపోర్ట్...

విజయవాడ : ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోంది. ప్రభుత్వం ఏర్పాటు వంద రోజులు దాటుతోంది. గత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను అధిగమిస్తూ.. సరికొత్త పాలనతో ముందుకు సాగుతున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారు. కష్టాల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబు అంటే ఒక విజినరీ..చంద్రబాబు అంటే అభివృద్ధికి చిరునామా..చంద్రబాబు అంటే ఒక పక్కా ప్రణాళిక..ఇలా చంద్రబాబు గురించి చాలా రకాలుగా చెప్పుకోవచ్చు.ఒక రాజకీయ పార్టీ నాయకుడికి అనేక పార్శ్వాలు ఉంటాయి.చంద్రబాబులో సైతం అవి వెతకవచ్చు.కానీ ఆయన మాత్రం ఒక పాలనా దక్షుడు.ఈ విషయాన్ని ప్రత్యర్థులే ఒప్పుకుంటారు.24 గంటల్లో 16 గంటలపాటు ప్రజల కోసమే పనిచేసే నాయకుడు చంద్రబాబు. తాను పనిచేయడమే కాదు అందరూ పని చేస్తేన..మంచి ఫలితాలు వస్తాయని భావిస్తారు.ఈ క్రమంలోనే ఆయనకు వ్యతిరేకించిన వారు ఎక్కువయ్యారు.

ఆ విషయాన్ని పక్కన పెడితే..ప్రజలు ఎంతో నమ్మకంతో ఈసారి ఆయనను గెలిపించారు.ఈ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.ఆయన పాలన వంద రోజులు దాటింది. నాలుగు నెలలకు సమీపిస్తోంది. అందుకే చంద్రబాబు నవ పాలన ఎలా ఉందన్న విషయం ఇప్పుడు ఆసక్తిగా మారింది. నాలుగు మాసాల్లో చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాల పైన చర్చ సాగుతోంది. పనిచేయాలంటే యంత్రాంగం ముఖ్యం. అందుకే పాలన యంత్రాంగం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు. ఐఏఎస్ ల నుంచి ఐపీఎస్ ల వరకు అందర్నీ మార్చేశారు. కూటమి సర్కార్ లక్ష్యాలను సాధించే వారికి, మనసెరిగి పనిచేసే వారికి పెద్ద పీట వేశారు. అదే సమయంలో గత వైసిపి సర్కారు ప్రాధాన్యాలను వదిలిపెట్టని వారిని దూరంగా ఉంచారు. తద్వారా పాలన యంత్రాంగం పై చంద్రబాబు తనదైన ముద్ర వేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధినిసమ ప్రాధాన్యమిస్తున్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు సమీకరించడం,యువతకు అవకాశాలు కల్పించడం విషయంలో దూకుడుగా ముందడుగు వేస్తున్నారు. వైసిపి దెబ్బతో దూరమైన కంపెనీలను తిరిగి తెచ్చేందుకు శతభితాల ప్రయత్నిస్తున్నారు.ఐదేళ్ల వైసిపి పాలనలో రాజధానిలేని రాష్ట్రంగా మిగిలింది ఏపీ.అందుకే అమరావతి రాజధాని నిర్మాణంపై దృష్టి పెట్టారు చంద్రబాబు.కేంద్రం నుంచి నిధులు పొందగలిగారు.

అదే సమయంలో వైసీపీ విధానాలతో అమరావతి నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను, సంస్థలను తిరిగి తెచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో చాలావరకు సక్సెస్ అయ్యారు కూడా.పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కంపెనీలను ఆహ్వానిస్తున్నారు.యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టారు.ఒకవైపు ప్రభుత్వ కొలువులు, మరోవైపు ప్రైవేటు ఉద్యోగాలు పొందే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.సంక్షేమంలో కూడా కీలక అడుగులు వేయగలిగారు.పింఛన్ల పెంపుతో పాటు బకాయిలను సైతం అందించగలిగారు.ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులకు జీతాల సమస్య లేకుండా చేయగలిగారు.రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు.15 రూపాయలకే పేదవాడి ఆహార అవసరాన్ని తీర్చగలిగారు.దీపావళి నుంచి గ్యాస్ సిలిండర్లు అందించేందుకు సిద్ధపడుతున్నారు.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంపై సన్నాహాలు చేస్తున్నారు.రైతులకు సాగు పెట్టుబడి,పిల్లలు చదువుకునేందుకు ప్రోత్సాహం వంటి మంచి విషయాల్లో సైతం సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు.మొత్తంగా నాలుగు మాసాల నవ పాలనలో చంద్రబాబుకు మంచి మార్కులు పడుతున్నాయి.

వండర్లు క్రియేట్ చేస్తున్న మేకిన్ ఇండియా

ముంబై, అక్టోబరు భారత్ మారుతోంది. ఒకప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.వాహన ఎగుమతుల్లోనే భారత్ చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు అధిక సంఖ్యలో మేడ్ ఇన్ ఇండియా వాహనాలను ఎగుమతి చేస్తోంది. సియామ్ ఇటీవల సెప్టెంబర్ 2024లో వాహనాల ఎగుమతి నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, గత సెప్టెంబర్ నెల వరకు ఎన్ని వాహనాలు ఎగుమతి చేశారు. ఏ విభాగంలో ఎన్ని యూనిట్లను విదేశాలకు పంపించారన్నదీ ప్రకటించారు.ఎగుమతిరంగంలో భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమకు ఇది నిజంగానే శుభవార్త. మేడ్-ఇన్-ఇండియా వాహనాల డిమాండ్ ఏప్రిల్-సెప్టెంబర్ 2024 మధ్య కాలంలో సంవత్సరానికి 14% పెరిగింది. సెప్టెంబరు 2024లో వాహన విక్రయాల నివేదికను సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (౼ఎంఒ) విడుదల చేసింది. ఇందులో మేడ్ ఇన్ ఇండియా వాహనాల ఎగుమతి సమాచారం వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, గత నెలలో 4,66,409 యూనిట్ల వాహనాలు అనేక దేశాలకు ఎగుమతి అయినట్లు వెల్లడించింది.డేటా ప్రకారం, మేడ్-ఇన్-ఇండియా వాహనాల డిమాండ్ ఏప్రిల్-సెప్టెంబర్ 2024 కాలంలో 14% పెరిగి 25,28,248 యూనిట్లకు చేరుకుంది. గత నెలలోనే మొత్తం 4,66,409 యూనిట్లు ఎగుమతి అయ్యాయి. సెప్టెంబర్ 2023లో ప్రపంచవ్యాప్తంగా 3,91,717 యూనిట్లు ఎగుమతి అయితే, అటువంటి పరిస్థితిలో, సంవత్సర ప్రాతిపదికన, వాహన తయారీదారులు గత నెలలో 19.1 శాతం ఎక్కువ వాహనాలను ఎగుమతి చేశారు.ప్యాసింజర్ వాహన విభాగంలో మొత్తం 3,76,912 యూనిట్ల ఎగుమతి అయ్యాయి. జూ వాహనాలు ? 6,791 యూనిట్లు పెరిగాయి. ఇటు దేశీయ మార్కెట్‌లో హ్యాచ్‌బ్యాక్‌లు మరియు సెడాన్‌ల డిమాండ్ మందగమనాన్ని బఫర్ చేయడంలో సహాయపడ్డాయి. 1,67,757 యూనిట్లు బలమైన 43% జనీజ వృద్ధితో, జఎలు మొత్తం ఖఎ ఎగుమతుల్లో 44% వాటాను కలిగి ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సగం దశలో ప్రయాణీకుల వాహనాల ఎగుమతి అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఇండియా, ఈజ2025లో నాల్గవ ఆర్థిక సంవత్సరంలో తన నంబర్ 1 ఎగుమతిదారు టైటిల్‌ను నిలుపుకోవడానికి సిద్ధంగా ఉంది. ఏప్రిల్-సెప్టెంబర్ 2024లో 1,47,063 యూనిట్ల షిప్‌మెంట్‌లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇది హ్యుందాయ్ మోటార్ ఇండియా కంటే 62,162 ప్యాసింజర్ వాహనాల కంటే ముందుంది. రెండో స్థానంలో హ్యుందాయ్ కొనసాగుతోంది. వోక్స్‌వ్యాగన్ ఇండియా మొదటిసారిగా 35,079 యూనిట్లు, స్టెల్లార్ 74% వృద్ధితో నంబర్ 3 స్థానానికి చేరుకుంది.నివేదిక ప్రకారం, గత నెలలో అత్యధిక ఎగుమతులు ద్విచక్ర వాహనాల విభాగంలో ఉన్నాయి. సెప్టెంబర్ 2024లో ఈ విభాగంలో 3,72481 యూనిట్లు ఎగుమతి చేయబడ్డాయి. గత ఏడాది ఇదే కాలంలో 3,02,220 యూనిట్లు ఎగుమతి అయ్యాయి. మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, మోపెడ్‌లను కలిగి ఉన్న భారతీయ ద్విచక్ర వాహన పరిశ్రమ, ప్రస్తుతం దేశీయ, ఎగుమతి మార్కెట్లు రెండింటిలోనూ మంచి రన్‌ను సాధిస్తోంది. దేశీయ మార్కెట్లో ఏప్రిల్ ? సెప్టెంబర్ 2024 మధ్య 1,01,64,980 యూనిట్లు అంటే 10 మిలియన్ యూనిట్ల అమ్మకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా బలమైన 16.31% వృద్ధిని నమోదు చేసింది . టూవీలర్ వాహనాల ఎగుమతి విషయంలో కూడా బాగానే ఉంది. 2025 ప్రథమార్ధంలో, తొమ్మిది ౼ఇఓల నుండి మొత్తం విదేశీ షిప్‌మెంట్‌లు 19,59,145 యూనిట్లు, అంతేఅదనంగా 273,328 ద్విచక్ర వాహనాలు ఎగుమతి చేయడం జరిగింది. ఫలితంగా 907,85 యూనిట్ల ఎగుమతితో 16% పెరుగుదల నమోదైంది.మోటార్‌సైకిల్ ఎగుమతులు 16,41,804 యూనిట్లు అంటే 15.60% పెరిగాయి) జూలై 2024 చివరి వరకు మొత్తం ఎగుమతుల్లో 84% వాటా కలిగి ఉండగా, 314,533 యూనిట్లలో స్కూటర్ షిప్‌మెంట్‌లు సంవత్సరానికి 19% పెరిగాయి. ముఖ్యంగా బజాజ్ ఆటో 764,827 యూనిట్లతో అగ్ర ఎగుమతిదారుగా కొనసాగుతోంది. ౼ఎూ మోటార్ కో దాని రెండవ ర్యాంక్ అంటే 26% వాటాను కొనసాగిస్తోంది. హోండా మోటార్‌సైకిల్ �డ స్కూటర్ ఇండియాఎగుమతి మార్కెట్ వాటాలో అత్యధిక పెరుగుదలను నమోదు చేసుకుంది. ఇది సంవత్సరం క్రితం 10% నుండి 14%కి పెరిగింది. తొమ్మిది ఎగుమతిలో సుజుకి మాత్రం క్షీణతను చూసింది.సియామ్ నివేదిక ప్రకారం, త్రీ-వీలర్ ఎగుమతుల్లో 18% క్షీణతతో సంవత్సరానికి 18% క్షీణతను నమోదు చేసింది. 97,729 యూనిట్లకు మొదటి ఆరు నెలల్లో 1,53,199 యూనిట్లను ఎగుమతి చేసింది. ఇది డిమాండ్‌లో పునరుద్ధరణను సూచిస్తోంది. పోటీలో ఉన్న ఆరు కంపెనీల్లో రెండు ? ౼ఎూ,ఫోర్స్ మోటార్స్ క్షీణతను నమోదు చేశాయి. దీని ఫలితంగా వారి ఎగుమతి మార్కెట్ వాటా తగ్గింది.దేశీయ మార్కెట్ లీడర్ బజాజ్ ఆటో కూడా త్రీ-వీలర్ ఎగుమతులలో నంబర్ 1 గా ఉంది. 87,907 యూనిట్లు, అంటే 13%, ఇది ఒక సంవత్సరం క్రితం 50%తో పోలిస్తే 57% మార్కెట్ వాటాను అందించింది. ౼ఎూ మోటార్ కో 18% పతనాన్ని చూసింది. అంటే దాని ఎగుమతుల వాటా ఏడాది క్రితం 44% నుండి 37%కి పడిపోయింది.అయితే పియాజియో వెహికల్స్, 6670 యూనిట్లతో 16% పెరుగుదలను నమోదు చేసింది.2024లో దాని మార్కెట్ వాటా 3.69% నుండి 4.35%కి పెరిగింది. అతుల్ ఆటో కూడా 1,122 యూనిట్లతో మంచి పనితీరును కనబరిచింది. మహీంద్రా డ మహీంద్రా 24% వృద్ధిని సాధించింది. ఇది 625 యూనిట్లు ఎగుమతి చేయగలిగింది. ఏడాది క్రితం కంటే 546 అదనపు త్రీ-వీలర్లను రవాణా చేసింది.సియామ్ నివేదిక ప్రకారం, జూలై నుండి సెప్టెంబర్ వరకు రెండవ త్రైమాసికంలో ఎగుమతులు 13.3 శాతం పెరిగాయి. ఈ కాలంలో, భారతదేశం నుండి మొత్తం 1335681 యూనిట్లు ఎగుమతి చేయబడ్డాయి. 2023 రెండవ త్రైమాసికంలో ఈ సంఖ్య 1179008 యూనిట్లుగా ఉంది.9,745 యూనిట్లు మరియు 27% మార్కెట్ వాటాతో ఇసుజు మోటార్స్ నంబర్ 1 అఎ ఎగుమతిదారుగా నిలిచింది. 2024లో 16% తగ్గుదల అంటే 65,816 యూనిట్లు ఎగుమతి చేసింది. వాణిజ్య వాహన విభాగం 35,731 యూనిట్ల విదేశాలకు ఎగుమతి చేసింది. ఇది గత సంవత్సరానికి కంటే 12%కి పెరిగింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ దశలో, అఎ పరిశ్రమ ఇప్పటికే దాని ఎగుమతుల్లో 54% సాధించింది.ఆసక్తికరంగా,డేటా ప్రకారం, ఇసుజు మోటార్స్ ఇండియా 9,745 యూనిట్లతో బలమైన 25% వృద్ధితో ప్రస్తుతం నంబర్ 1 అఎ ఎగుమతిదారుగా ఉంది. ఇసుజు మార్కెట్ వాటా ఒక సంవత్సరం క్రితం 24% నుండి 27%కి పెరిగింది. 2024లో ఎగుమతులు 16,329 యూనిట్లను మెరుగుపరచడానికి 6,584 యూనిట్ల దూరంలో ఉంది. మహీంద్రా డ మహీంద్రా, 8,496 యూనిట్లతో దాని అఎ ఎగుమతుల్లో 12% వృద్ధిని నమోదు చేయగా, 7,833 యూనిట్లతో టాటా మోటార్స్ 7% తగ్గింది.దాని మార్కెట్ వాటా 26% నుండి 22%కి పడిపోయింది. అశోక్ లేలాండ్ గత ఆరు నెలల్లో 10% వృద్ధితో 5,644 యూనిట్లను విదేశాలకు రవాణా చేసింది. ఎఇ కమర్షియల్ వెహికల్స్ 2,322 యూనిట్లతో 32% వృద్ధిని నమోదు చేసింది.ఇండియా ఆటో ఎగుమతి సంఖ్యలలో పునరుద్ధరణ అన్ని వాహన విభాగాలకు ప్రయోజనం చేకూరుస్తోంది, ఇది రాబోయే ఆరు నెలలు, అంతకు మించిన కాలానికి మంచి సూచన. దేశీయ, విదేశ ఎగుమతి మార్కెట్ విక్రయాల న్యాయబద్ధమైన నిర్వహణ జాబితా నిర్వహణతో పాటు సామర్థ్య వినియోగానికి సహాయపడుతుంది. కీలకమైన గ్లోబల్ మార్కెట్లలో డిమాండ్ పెరగడంతో, పరిస్థితులు మెరుగుపడగలవని అంచనా. ఎగుమతి రంగంలో మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులపై లాభాల మార్జిన్లు తరచుగా మెరుగ్గా ఉంటాయన్నదీ కొసమెరుపు.

ఇద్దరు మాజీలకు చిక్కుల్లే

హైదరాబాద్ : మూసీ పరివాహక ప్రాంతంలో ఇద్దరు మాజీ మంత్రులకు ఫంక్షన్ హాల్స్ ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. రెండోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత తమకు ఉన్న పలుకుబడితో సదరు లీడర్లు మూసీ బఫర్ జోన్ ను ఆక్రమించి, ఫంక్షన్ హాల్స్ నిర్మించినట్లు పార్టీ వర్గాల్లో ఉన్న టాక్. మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఆ ఫంక్షన్ హాల్స్ ను తొలగించక తప్పదనే చర్చ స్థానికంగా వినిపిస్తున్నది. అందుకే ప్రభుత్వం చేపడుతున్న పునరుజ్జీవ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నారేమోనని అనుమానం గులాబీ పార్టీ కేడర్ లో నెలకొన్నది.రెండోసారి పవర్‌లోకి వచ్చిన తరువాత గులాబీ పార్టీకి చెందిన ఇద్దరు లీడర్లు నాగోల్ ప్రాంతంలో మూసీ పక్కనే ఫంక్షన్ హాల్స్ నిర్మించారు. వీరిద్దరు కేసీఆర్ కేబినెట్ లో మంత్రులుగా పనిచేశారు. నిజానికి సదరు లీడర్ల మధ్య పెద్దగా వ్యాపార సంబంధాలు లేవు. కానీ అందులో ఒక లీడర్ కుమారుడికి మొదటి నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనుభవం ఉంది. ఆ లీడర్ పుత్రుడు మూసీ దగ్గరలో ఉన్న సుమారు మూడున్నర ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్టు సమాచారం. అప్పటికే ఆ భూమి బఫర్ జోన్ లో ఉందని అధికారులకు సమాచారం ఉంది. కానీ రూలింగ్ పార్టీ కావడంతో మౌనంగా ఉండిపోయినట్టు తెలుస్తున్నది. అయితే బఫర్ జోన్ లో ఉన్న భూమిని కొనుగోలు చేసి, పక్కనే ఉన్న మరికొంత భూమిని ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించినట్టు విమర్శలు ఉన్నాయి. ఆ నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, ప్రభుత్వ పరంగా సహకరించిన ఓ సీనియర్ గులాబీ లీడర్ కు ఆ ఫంక్షన్ హాల్ లో వాటా ఇచ్చినట్టు గులాబీ పార్టీ లీడర్లు మాట్లాడుకుంటున్నారు. అలాగే ఆ చుట్టుపక్కల మరికొంత మంది బీఆర్ఎస్ లీడర్లకు ఫంక్షన్ హాల్స్ ఉన్నట్టు ప్రచారం ఉంది. అవన్ని కూడా మూసీ పునరుజ్జీవంలో కూల్చివేస్తారనే చర్చ స్థానికంగా జరుగుతున్నది.మూసీ నది బఫర్ జోన్ లో బీఆర్ఎస్ లీడర్లకు చెందిన నిర్మాణాలపై ప్రభుత్వం ఆరా తీసినట్టు తెలిసింది. 2018 తరువాత నుంచే నాగోల్ నుంచి మొదలుకుని శాలిగౌరారం (భువనగిరి జిల్లా) వరకు మూసీకి ఇరువైపులా ఉన్న విలువైన భూములు గులాబీ లీడర్ల చేతుల్లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతున్నది. అక్కడ ప్రస్తుతం ఉన్న నిర్మాణాలు ఏంటి? ఆ భూములు ఎవరు పేరు మీద ఉన్నాయి? ఏ ఏడాది అక్కడ నిర్మాణాలు చేపట్టారు? అనే వివరాలను ప్రభుత్వం సేకరించినట్టు సమాచారం. సమయం, సందర్భం చూసుకుని ఆ లిస్టును బహిర్గతం చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తున్నది. అలాగే నిర్మాణాల అనుమతుల కోసం రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఫైర్ డిపార్ట్ మెంట్స్‌కు సమర్పించిన దరఖాస్తులను విడుదల చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

మూసీపై కేసీఆర్ స్ట్రాటజీ ఏంటీ

హైదరాబాద్ : ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు మూసీ నది చుట్టూనే తిరుగుతున్నాయి. అందులోనూ ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు నుంచి ప్రభుత్వంపై కొట్లాడుతూనే ఉన్నారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తూనే ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన చాలా వరకు పోరాడుతున్నారు. ఇటు వరుసగా ప్రెస్‌మీట్లు పెడుతూ.. వరుసగా మూసీ బాధితులను కలుస్తూ వస్తున్నారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని వారికి ధైర్యం ఇస్తున్నారు. మీ తరఫున తాము కొట్లాడుతామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు.మరోవైపు.. మూసీ ప్రాజెక్టుపై ఎవరికి వారుగా అటు ప్రభుత్వం, ఇటు కేటీఆర్ నిత్యం చెప్పే ప్రయత్నమే చేస్తున్నారు. విలేకరుల సమావేశాలు పెడుతూ ఒకరిపై ఒకరు విరుచుకుపడుతూనే ఉన్నారు. ఎవరికి వారుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇస్తూ వస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ కూడా పెద్దఎత్తున ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. గంటన్నరకు పైగా కేవలం మూసీ మీదే మాట్లాడారు. కేటీఆర్ మాత్రం.. మూసీ సుందరీకరణ అంటే తమకూ ఇష్టమేనని చెప్పుకొచ్చారు. అయితే.. తమ ప్రభుత్వం హయాంలో మానవతా దృక్పథంతో ఆపేశామని తెలిపారు. అసెంబ్లీలో చర్చ పెడుదామని, ఈ ప్రాజెక్టు అవసరమో కాదో తేలుద్దామని అన్నారు.అయితే.. అసెంబ్లీలో గులాబీ పార్టీకి చెప్పుకోదగిన బలమే ఉంది. దాంతో తమ సభ్యుల ద్వారా ముక్తకంఠంతో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు ప్లాన్‌ను అడ్డుకోవచ్చని కేటీఆర్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. అయితే.. రేవంత్ కూడా బీఆర్ఎస్‌కు అదే ఆఫర్ ఇచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ సమావేశానికి వస్తారా అన్న ఒక ప్రశ్న కూడా వినిపిస్తోంది. గతంలో బీఆర్ఎస్ హయాంలో అసెంబ్లీలో చర్చ పెడితే సస్పెన్షన్లు ఉండేవి. కానీ.. తాము అలాంటి వాటి జోలికి పోమని, పూర్తిస్థాయిలో చర్చిద్దామని ముఖ్యమంత్రి ఆహ్వానిస్తున్నారు. కానీ.. బీఆర్ఎస్ నేతల నుంచి దానిపైనా ఎలాంటి స్పందన రావడంలేదు.ఇక.. కేటీఆర్ నిన్న కొండా సురేఖపై పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరుకావాల్సి ఉండే. కానీ.. కేటీఆర్ మాత్రం మూసీ పవర్ ప్రజెంటేషన్ బిజీలో ఉండి అటు అటెండ్ అవ్వలేదు. దాంతో కోర్టు కూడా కాస్త అసహనం వ్యక్తం చేసింది. అయితే.. మూసీకే ఇంతలా ప్రియారిటీ ఇస్తున్న కేటీఆర్.. మూసీపై సరైన స్ట్రాటజీ ప్రకటించడం లేదన్న అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఆ ప్రాజెక్టు వద్దని తాము చెప్పడంలేదని అంటున్నారు.. ఆ ప్రాజెక్టులో అవినీతి జరుగుతోందని అంటున్నారు.. నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని అంటున్నారు.. కానీ ఎక్కడా కూడా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడమా.. ఆపడమా అనేది మాట్లాడడం లేదు. దీంతో అసలు మూసీ విషయంలో కేటీఆర్ స్ట్రాటజీ ఏంటనేది ఎవరికీ అంతుపట్టడంలేదు. ఎంతసేపు లక్షన్నర కోట్లను మూసీ కోసం ఖర్చు పెడుతున్నారనే తప్ప.. రేవంత్ చెప్పినట్లుగా సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రం ముందుకు రావడంలేదు. ఇటు ప్రజల్లోనూ ఎంతసేపు బీఆర్ఎస్ నేతలు చెప్పిందే చెబుతున్నారనే కానీ.. పరిష్కార మార్గాలు కానీ, పరిహారంపై కానీ మాట్లాడడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

హిమాయత్ సాగర్‌లో భారీ కొండ చిలువ

రంగారెడ్డి హిమాయత్ సాగర్ జలాశయం లో భారీ కొండ చిలువ కలకలం రేపింది. జలాశయం క్రస్ట్ గేటు వద్ద కొండచిలువ ఇరుక్కుంది. నరక యాతన అనుభవిస్తున్న కొండ చిలువను జల మండలి సిబ్బంది గుర్తించారు. స్నేక్ సొసైటీ సభ్యులకు సమాచారం అందించారు స్నేక్ సొసైటీ సభ్యులువచ్చి క్రస్ట్ గేటు వద్ద ఇరుకున్న కొండ చిలువ ను కాపాడారు. దైర్యం గా క్రస్ట్ గేటు వద్ద కు దిగి. పాము నోటిని పట్టుకొని తాడు సహాయం తో మీదకు వచ్చారు. తరువాత అనంతరం భారీ కొండ చిలువను జూ అధికారులకు అప్పగించారు. భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ జలాశయం కు కొట్టుకు వచ్చినట్లు అనుమానిస్తున్నారు.

ఆ గ్రామమే చదువుల గ్రామం...

భోపాల్ : లక్షల మంది జనాభా ఉన్న పట్టణాల నుంచి ఒకరిద్దరు సివిల్స్ ఎగ్జామ్ ను క్రాక్ చేస్తే అదే గొప్పగా ప్రచారం జరుగుతుంది. కానీ మధ్య ప్రదేశ్‌లో కేవలం ఐదు వేల జనాభా ఉండే పడియాల్ అనే గ్రామంలో మాత్ర యువత చాలా ఈజీగా ఐఏఎస్, ఐపీఎస్ సాధించేస్తూంటారు. ఇప్పటికే ఆ గ్రామం నుంచి వంది మందికిపైకా సివిల్ సర్వీస్ అధికారులు వచ్చారు. మాల్వా రీజియన్‌లో ఉన్న ఈ గ్రామంలో ఉన్న వారంతా గిరిజనులే. భిల్ అనే కమ్యూనిటీకి చెందిన గిరిజనులు అత్యంత క్లిష్టపరిస్థితుల్లోనూ తమ బిడ్డలకు మంచి చదువులు చెప్పించేందుకు ప్రాధాన్యం ఇస్తారు. పడియాల్ గ్రామంలో 90 శాతం మంది చదువుకున్నవారు ఉంటారు. వద మంది సివిల్ సర్వీస్ అధికారులే కాదు.. అనేక ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు ఈ గ్రామానికి చెందిన వారు ఉన్నారు.

దిగువ కోర్టుల్లో న్యాయమూర్తులు, ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ అధికారులు, వైద్యులు, లాయర్లు, ఫారెస్ట్ ఆఫీసర్లు కూడా ఈ గ్రామం నుంచి వచ్చారు. భిల్ కమ్యూనిటీకి చెందిన వారు వైద్య పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తూంటారు. ప్రతి ఏడుగురిలో నలుగురు మెడికల్ సీట్లు సాధిస్తూంటారు. జేఈఈలో వారికి కీలక ర్యాంకులు వస్తూంటాయి. ఈ ఏడాది ఆ ఊరి నుంచి నలుగురు మెడికల్ సీట్లు, ముగ్గురు ఏఇఇ ర్యాంకులతో మంచి ఐఐటీ కాలేజీల్లో సీట్లు సంపాదించారు. ఈ గ్రామంలో ప్రతి కుటుంబం నుంచి సగటున ఒక్కరైనా గవర్నమెంట్ ఉద్యోగి ఉన్నారు. స్వాతంత్రం వచ్చిన తరవాత ఈ గ్రామంలోని యువత చదువులపై ఎక్కవగా దృష్టి పెట్టారని.. ఆ ట్రెండ్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. గ్రామంలో విద్యా సంబంధిత అంశాల్లో గ్రామస్తులు ఎతో చురుకుగా ఉంటారు. ప్రతి విద్యార్థి ఐఏఎస్, ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతోనే పని చేస్తూంటారు. స్కూళ్లలో స్మార్ట్ క్లాసులు కూడా జరుగుతూంటాయి. సర్వీస్ నుంచి రిటైరైన వారు ఆ గ్రామంలోని విద్యార్థుల్ని మరింతగా ఉన్నత స్థానానికి చేర్చేందుకు సేవలు అందిస్తూ ఉంటారు. విద్య, వైద్య రంగాల్లో పడియాల్ గ్రామానికి సేవ చేందుకు పన్నెండు మంది రిటైర్డ్ అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్నారు. అందరికీ కోరుకున్నట్లుగా సివిల్ సర్వీస్ రాకపోయినా కీలక ఉద్యోగాలు లభిస్తున్నాయి. కొంత మంది విదేశాల్లోనూ ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం కూడా యువతకు సూచిస్తోంది

వయనాడ్‌లో ప్రియాంకపై పోటీచేసే నవ్య హరిదాస్

తిరువనంతపురం : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గత లోక్ సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్ బరేలి నియోజకవర్గాల నుంచి పోటీచేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, కేరళ రాష్ట్రంలోని వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాహుల్ గాంధీ రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికలకు సంబంధించి ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. నవంబర్ 13వ తేదీన వయనాడ్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ గాంధీ సోదరి, కాంగ్రెస్ మహిళా నేత ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయనున్నారు. అయితే, బీజేపీ అధిష్టానం ప్రియాంక గాంధీపై పోటీకి నవ్య హరిదాస్ (39)ను బరిలోకి దింపేందుకు నిర్ణయించింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నవ్య హరిదాస్ పై పడింది. ప్రియాంక గాంధీని ఎదుర్కొనే సత్తా నవ్య హరిదాస్ ఉందా..? ఇంతకీ ఆమె ఎవరు.. ఆమె రాజకీయ ప్రస్థానం ఏమిటి అనే విషయాలపై చర్చ జరుగుతుంది.నవ్య హరిదాస్ వృత్తిరిత్యా సాఫ్ట్ వేర్ ఇంజనీర్. ఆమెకు 39 సంవత్సరాలు. రాజకీయాలపై ఆసక్తి ఉండటంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. అయితే, కొద్దికాలంలోనే బీజేపీలో ఆమె తనదైన ముద్ర వేసుకున్నారు. దీంతో అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. ఆమె భర్త పేరు శోభిన్ శ్యామ్. నవ్య 2007లో కాలికట్ యూనివర్శిటీలో కేఎంసీటీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసింది. ఆ తరువాత మెకానికల్ ఇంజనీర్ గా కొద్దిరోజులు ఉద్యోగం చేశారు. రాజకీయాలపై ఆసక్తితో ఆమె బీజేపీలో కి ఎంట్రీ ఇచ్చింది. కోజికోడ్ కార్పొరేషన్ లో రెండు సార్లు కౌన్సిలర్ గా నవ్య హరిదాస్ పనిచేశారు.బీజేపీలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగానూ నవ్య హరిదాస్ పనిచేశారు. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా కొజికోడ్ దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిపై ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో 24,873 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. నవ్యకు రూ. 1,29,56,264 విలువైన ఆస్తులు ఉన్నాయని, మొత్తం రూ. 1,64,978 అప్పులు ఉన్నాయని ఏడీఆర్ తెలిపింది.

బడ్జెట్ ఎప్పుడు...

విజయవాడ : ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ, వ్యయ అంచనాలు ప్రతి ఏడాది మార్చిలోనే అసెంబ్లీలో పెడతారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలోనే ఆ పని చేస్తుంది. అందులో రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు, ఇతర వివరాలు చూసుకుని పద్దు రెడీ చేసుకుంటారు. ఆంధ్రప్రదేశ్ ఈ ఏడాది బడ్జెట్ లేకుండానే నడిచిపోతోంది. ఎన్నికల కారణంగా జగన్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ పెట్టింది. అధికారంలోకి వచ్చిన టీడీపీ నాలుగు నెలలైనా ఆర్థిక పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియడం లేదని ఇంకా బడ్జెట్ పెట్టలేదు. దీనిపై వైఎస్ఆర్సీపీ విమర్శలు గుప్పిస్తోంది. జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఓటాన్ అకౌంట్.. టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా పద్దులు నిర్వహిస్తున్నారు. జూన్‌లో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాస్త చక్కదిద్దిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని చెప్పింది. ఓటాన్ అకౌంట్ ద్వారా ఆగస్ట్ నుంచి నవంబర్ వరకు నాలుగు నెలల కోసం రూ.1,29,972.97 కోట్లకు గవర్నర్ అనుమతి తీసుకుంది. ఈ సారి మాత్రం తప్పనిసరిగా బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సిందే. అందుకే నవంబర్‌లో ఈ పని పూర్తి చేయాలని అనుకుంటోంది. ఆషామాషీగా బడ్జెట్ ప్రవేశ పెడితే సరిపోదు.. సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే వృద్ధాప్య, ఇతర పెన్షన్ల మొత్తాన్ని పెంచి అమలు చేస్తున్నారు. మిగతా పథకాలకు నిధులు కేటాయించాల్సి ఉంది. మెజార్టీ నిధులు సంక్షేమ పథకాలకే వెచ్చించాల్సి ఉంటుంది. నిధుల సమీకరణ, కేటాయింపుల విషయంలో ఆర్థిక శాఖ అధికారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో పథకానికి ఎంత ఖర్చు అవుతుందనే లెక్కలు వేస్తున్నారు. గత ప్రభుత్వంలో పూర్తిగా సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు. దాని వల్ల ఆర్థిక కార్యకలాపాలు మందగించాయి. ఈ బడ్జెట్‌లో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు కూడా ప్రాధాన్యత అంశంగా నిధులు కేటాయించనున్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు, సాయంపైనా స్పష్టత రావడంతో అధికారులు బడ్జెట్ రూపకల్పనలో బిజీగా ఉన్నారు. మరో వైపు వైసీపీ అధినేత జగన్ నాలుగు నెలలు గడిచినా సూపర్ సిక్స్ లేదని.. సూపర్ సెవన్ లేదని అసలు డీబీటీనే అమలు కావడం లేదని అంటున్నారు. తాను ఉన్నట్లయితే ఈ పాటికి రైతు భరోసా, అమ్మఒడి అన్నీ జమ చేసేవాడినని అంటున్నారు. అయితే ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి బహిరంగసభలు పెట్టి బటన్ నొక్కిన నిధులు కూడా విడుదల చేయలేదని ఆయన మరోసారి వచ్చి ఉన్నట్లయితే ఏపీ దివాలా తీసి ఉండేదని టీడీపీ నేతలు మండి పడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది.. బడ్జెట్ ప్రవేశ పెడతున్నామని హామీ ఇచ్చిన ప్రతి పథకం అమలు చేస్తామని భరోసా ఇస్తున్నారు.

ఇంకా రైతు సాయుధ పోరాటం గుర్తులు

శ్రీకాకుళం : నాటి నక్జల్ బరి, గిరిజన సాయుధభూపోరాటం నుంచి నేటి మావోయిస్టు పార్టీ వరకు సీక్కోలు జిల్లా పేరు మార్మోగుతోంది. ఉద్యమాల ఖిల్లా సిక్కోలు జిల్లా అంటు చరిత్రలో నిలుస్తోంది. నాడు భూ స్వాములు పెత్తనం, వైద్య, విద్య,రహదార్లులేక నానా అవస్థలు పడడంతో ఉద్యమం 1960 లో మొదలైంది. ఇది రాను రాను సాయుధ భూపోరాటంగా మారింది. అమరులైన కామ్రేడ్స్ వెంపటాపు సత్యం, ఆదిబట్ల కైలాసంతో ప్రారంభమై ఉద్దానం ప్రాంతానికిచెందిన పంచాది కృష్ణ మూర్తి, తామాడ గణపతిలు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. వారికి సుబ్బారావు పాణిగ్రాహి, చాగంటి భాస్కర రావు, మల్లికార్జున, పంచాది నిర్మల, సరస్వతి అంకమ్మలు ఇలా అనేక మంది జిల్లా కు చెందిన వారే ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు.1968 సంవత్సరం నవంబర్ 25న నూతన విప్లవ పంథా నాయకుడు వెస్ట్ బెంగాల్ కు చెందిన కామ్రేడ్ చారు మజుందార్ పిలుపు మేరకు శ్రీకాకుళం సాయుధ పోరాటం ప్రారంభమైందని చెప్పుకుంటుంటారు. ఈ ఉద్యమ నాయకుల్లో పంచాది కృష్ణమూర్తి, తామాడ గణపతి,నిర్మల తదితరులు 1969 మే 27న ఎన్ కౌంటర్ అయ్యారు. ఆ ఎన్ కౌంటర్ లో ఆరుగురు కామ్రేడ్స్ పంచాది కృష్ణ మూర్తి, తామాడ చినబాబు, బైనపల్లి పాపారావు, దున్న గోపాల్ రావు, రామచంద్ర ప్రధానో, నిరంజన్ సాహు, శృంగవరపు నర్సింహ మూర్తి అమరులయ్యారు. ఇది తొలిభూటకపు ఎన్ కౌంటర్ గా అప్పటి నక్జబరి పార్టీ ప్రకటించింది. ఈ అమరులైన వారిలో పలాస మండలం బొడ్డపాడుకు చెందిన పంచాది కృష్ణమూర్తి వంటి ముఖ్యనేతలున్నారు. అప్పటినుంచి బొడ్డపాడుకు ప్రత్యేకత సంతరించుకుంది. ఉవ్వెత్తి ఎగిసిపడిన శ్రీకాకుళం సాయుధపోరాటం దేశవ్యాప్తంగా సంతరించుకుంది. శ్రీకాకుళ పోరాటం వెనకడుగు వేసినా శ్రీకాకుళం నిప్పురవ్వలు దేశం నలుమూలలా వెదజల్లి రైతాంగ ఉద్యమాలను సృష్టిస్తున్న శ్రీకాకుళ సాయుధ పోరాటానికి విప్లవ జేజేలు పలికారు. ఓ వైపు ఉద్యమం కొనసాగిస్తునే మరో వైపు విద్యాభివృద్ధి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి బొడ్డపాడులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఉద్దానం ప్రాంతానికి చెందిన వారే మావోపార్టీలో పనిచేసిన వారున్నారు. బొడ్డపాడులో కూడ గతంలో మావో పార్టీలో పనిచేసి జైలు జీవితాన్ని అనుభవించిన వారున్నారు. ఉద్యమాలు పేరు చెప్పిన వెంటనే ప్రధానంగా గుర్తొచ్చేది శ్రీకాకుళం జిల్లా ఉద్యమం అలాంటి ఉద్యమం ఈరోజు చాలా నీరుగారిపోయింది అప్పుడు ఉన్న నేతలు లేరు ఎంతో పేరు ప్రత్యర్థులు కందిన మావోయిస్టులుగా ఈ ప్రాంతం పేరు ప్రఖ్యాతలు తీసుకొని వచ్చింది వాళ్ళు గుర్తులుగానే నేటికీ కొన్ని స్థూపాలు విగ్రహాలను కూడా ఇక్కడ స్థాపించారు. ఇప్పటికి కూడ భూస్వామ్య వ్యవస్థపై పోరాడుతునే ఉంటారు. బొడ్డపాడు గ్రామమంటే నిరంతరం పోలీసులు నిఘా పెట్టే రోజులే అధికమని చెప్పాలి. ఈ సందర్భంగానే బొడ్డపాడులో తొలుత గ్రంథాలయాన్ని కూడ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఆ గ్రామంలో పంచాది కృష్టమూర్తి , చారుమజుందర్ వంటి అగ్రనేతలు విగ్రహాలున్నాయి. ఆ గ్రామాన్ని సందర్శిస్తే ఉద్యమకారులు, రచయతులు, మాజీ మావో సభ్యులుకనపిస్తారు. శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధపోరాట గత స్మృతులను నెమరు వేసుకుంటును ఉంటారు. అమరుల బంధుమిత్రుల కమిటీ ఏర్పాటు చేసారు.

రాష్ట్ర కార్య దర్శి పద్మకుమారి మాట్లాడుతూ శ్రీకాకుళ ఉద్యమం లో పంచాది నిర్మల వంటి ఎంతో మంది మహిళలు పాల్గొని నేటి మహిళాలోకానికి ఆదర్శమయ్యారని, ఇప్పుడు కూడా మావోయిస్టు ఉద్యమంలో మహిళల పాత్ర ఎక్కువగానే ఉందన్నారు. అమరుల బంధు మిత్రుల కమిటీ రాష్ట్ర నాయకులు జోగి కోదండరావు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున 1969 మే 27న నిరాయుధులైన పంచాది కృష్ణమూర్తి, తామాడ చిన బాబు, బైనపల్లి పాపారావు, దున్న గోపాలరావు, రామ చంద్ర ప్రదానో, నిరంజన్, శృంగవరపు నరి సింహులును పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్గా చిత్రీకరించారని ఆప్రాంతీయులు వర్థంతి సభలో వెల్లడిస్తుంటారు. ఉద్యమం కోసం ప్రజల రక్షణ కోసం ఏదో సాధిద్దామని ఇందులోకి వచ్చాము పోరాటాలు వైపు వెళ్లి కొన్ని దళాల్లో పనిచేసే వచ్చాము కానీ ప్రజల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు భూస్వాముల చేసే ఆగడాలు ఎన్ని అన్ని కాదు దళితులపై నేటికీ ఎన్నో అవమానాలు కూడా ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ పోలీసులు మా ప్రాంతానికి వచ్చి నా పేరుతో సహా ఈశ్వరి అనే పేరుతో పోలీస్ స్టేషన్లో రికార్డులు ఉన్నాయి కనుక వాళ్ళు వచ్చి ఎప్పటికప్పుడు నా కోసం సమాచారాలు కూడా తీసుకుంటుంటారు. ప్రజల కోసం పోరాడి చివరకు నాకు సెంటు భూమి గానీ లేకుండా ఉంది నా భర్తను కూడా పోలీసులు కాల్చి చంపారు .. భూస్వాముల నుంచి జరుగుతున్న అరాచకాలు చూడలేక బొడ్డపాడు పలాస నుండి ఎక్కువగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమంలోకి ఎక్కువగా వెళ్లారు ఎంతోమంది పోలీస్ కాలపుల్లో మృతి చెందారు .ఆ తర్వాత ఉద్యమం నుంచి బయటకు వచ్చి నా పిల్లల్ని పోషించుకుంటూ బ్రతుకుతున్నానని మాజీ దళం ఈశ్వరమ్మ చెప్పారు

సోషల్ వార్‌కు రెఢీ..

ఒంగోలు : వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. పక్కా వ్యూహంతోనే అడుగులు ముందుకు వేస్తున్నారు. నాయకులు, కార్యకర్తలతో పాటు సోసల్ మీడియా విషయంలోనూ ఆయన చాలాదూకుడుగా ఉండాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు ఎన్నికలు అయిపోయి.. నాలుగు మాసాలు గడిచాయి. ఈ నాలుగు మాసాల కాలంలో పార్టీ నేతలు ఎలా ఉన్నా..ఇప్పటి నుంచి మాత్రం పక్కాగా ఉండాలని జగన్ సూచించారు. జమిలి ఎన్నికలు వస్తే..ఎప్పుడైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.అయితే.. మరీ ముఖ్యంగా, ప్రజలే కాకుండా.. సోషల్ మీడియాపై కన్నేయాలని పార్టీ కేడర్ సహా నాయకులకు సూచించారు. కేవలం మీడియా మీటింగులు, సభలు సమావేశాలే కాకుండా.. ప్రజల మధ్య ఉండడం తో పాటు సోషల్ మీడియాతోనూ సమరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ పరంగా కూడా సోషల్ మీడియాను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయనున్నట్టు చెబుతున్నారు. ప్రధాన మీడియాను బలంగా ఎదుర్కొనే దిశగా అడుగులు వేస్తున్నారు.అంటే.. మొత్తంగా వచ్చే నెలల్లో వైసీపీ పరంగా దూకుడు పెరగనుంది. అదేవిధంగా సోషల్ మీడియాలో నూ మార్పులు రానున్నాయన్నది సుస్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియాలో పనిచే సేందుకు పెద్ద ఎత్తున సొంత మీడియా నుంచి ఉద్యోగులను తరలిస్తున్నారు. ఇప్పుడు బయట నుంచి కూడా ఐటీ నిపుణులను తీసుకునే ఆలోచన చేస్తున్నారు.

దీంతో కౌంటర్‌కు ప్రతి కౌంటర్.. ఇచ్చేలా బలమైన వ్యూహంతో ముందుకు సాగాలన్నది జగన్ లక్ష్యంగా కనిపిస్తోంది.నిజానికి వైసీపీ ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత కూడా.. కొన్ని మీడియా సంస్థలు నేటికీ.. జగన్ ప్రభుత్వంలో ఇలా జరిగింది.

అలా జరిగింది.. అంటూ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నాయి. ఇది వైసీపీకి మరింత మైనస్‌గా మారుతోంది. ఈ నేపథ్యంలోనే పార్టీ పరంగా బలోపేతం చేయడం ఎలా ఉన్నా ఆయా మీడియా సంస్థలను బలంగా ఎదుర్కొనాలన్నది జగన్ వ్యూహంగా ఉంది. ఈ క్రమంలోనే సోషల్ సమరాన్ని తీవ్రతరం చేయాలన్నది ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. మరి ఏమేరకు దూకుడు చూపిస్తారో చూడాలి.

పంట వ్యర్థాలే కాలుష్య కారకాలు

శీతాకాలం సమీపిస్తుండటంతో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మళ్లీ వాయు కాలుష్యానికి స్వాగతం ఇస్తున్నాయి. గత నెల ప్రధాని కార్యాలయం ఈ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. వాహనాల కాలుష్యంతోపాటు, రోడ్లు, నిర్మాణాల దుమ్మధూళి, ఘనవ్యర్థాల నిర్వహణ ఇవన్నీ గత కొన్నేళ్లుగా వాయు కాలుష్యానికి దారి తీస్తున్నాయని చర్చించారు. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను మండించడం పెద్ద సమస్యగా తయారైంది. అక్టోబర్, నవంబర్ నెలలో కాలుష్యంలో 40% ఈ పంట వ్యర్థాలే కారణమవుతున్నాయి. ఈ ఏడాది పంజాబ్‌లో 19.52 మిలియన్ టన్నులు, హర్యానాలో 8 మిలియన్ టన్నుల వరి వ్యర్థాలను దగ్ధం చేస్తారని అంచనా. ఈ రెండు రాష్ట్రాలూ ఈ ఏడాది పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా నివారిస్తామని హామీ ఇచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో సుప్రీం కోర్టు ఈ పంట వ్యర్థాల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా పూర్తిగా నిలువరించాలని ఆదేశించింది. ఈ ఏడాది రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా కేంద్రం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తోంది. 2023 పంటకోతల సీజన్‌లో పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధం సంఘటనలు 2022 తో పోలిస్తే 59% తగ్గాయి. అలాగే హర్యానాలో 2023లో 40% తగ్గాయి. కానీ ఉత్తరప్రదేశ్‌లో మాత్రం పంటవ్యర్థాల దగ్ధం సంఘటనలు 30% పెరగడం గమనార్హం. ఈ సమస్య నివారణకు ఆర్థిక రాయితీలు కల్పించడం, ఇతర చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పంట వ్యర్థాలను 11.5 మిలియన్ టన్నుల వరకు దగ్ధం చేయకుండా పొలాల్లోనే వాటిని వినియోగించడం, మిగతా వ్యర్థాలను బయటకు తరలించడం చేస్తామని పంజాబ్ పేర్కొంది.దీంతో పాటు 2 మిలియన్ టన్నుల వరిగడ్డి వ్యర్థాలను ఎన్‌సిఆర్ రీజియన్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లలో మండించడానికి వినియోగిస్తున్నారు. అంటే వరిగడ్డి వ్యర్థాలను గుళికలుగా తయారు చేసి కార్బన్ వనరుగా వినియోగిస్తుంటారు. అయితే దీనికి కావలసిన యంత్రాలు రైతులకు అందుబాటులో లేవు. విద్యుత్ ప్లాంట్లలో పంట వ్యర్థాలను వినియోగించడం ఒక పరిష్కార మార్గమే అయినప్పటికీ, పొలం నుంచి పవర్‌ప్లాంట్‌కు ఈ వరిగడ్డి గుళికలను రవాణా చేసే వ్యవస్థ లేదు. పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన విధానాలు పాటించకపోవడం రైతులకు నష్టాలకు దారితీస్తోంది. సీజన్‌లో రెండు పంటలు వేస్తేనే కానీ తమకు నష్టాలు తీరవన్న ఉద్దేశంతో రైతులు వరిగడ్డిని దగ్ధం చేసి గోధుమ పంట సాగుకు సమాయత్తం అవుతుంటారు. అదే పంట వ్యర్థాల దగ్ధానికి దోహదమవుతోంది. వరికి బదులుగా పెసర వంటి పప్పు ధాన్యాల సాగును చేపట్టినా గిట్టుబాటు ధర లభించడం లేదు.అందువల్ల చేసేది లేక వరిని సాగు చేయవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. వరిగడ్డి దగ్ధం వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేస్తేనే కానీ సత్ఫలితాలు రావు. ఢిల్లీలో గత ఏడాది రికార్డు స్థాయిలో వాయు నాణ్యతా ప్రమాణాలు పడిపోయాయి. మళ్లీ గత కొన్ని రోజులుగా వాయు నాణ్యత క్షీణిస్తోంది. గత మూడు నెలల్లో మొదటిసారి ఎక్యుఐ (వాయు నాణ్యత ప్రమాణాలు) 200 నుంచి 300 మధ్యకు చేరుకుంది. ఐక్యుఎయిర్ 2023 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కాలుష్య దేశాల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. దేశంలో సగటున క్యూబిక్ సెంటీమీటర్‌కు ఎయిర్‌బోర్న్ పర్టిక్యులర్ మేటర్ (ఎం.పి) 2.5 మైక్రోగ్రామ్స్ గాను, గాఢత 54.4 మైక్రోగ్రామ్స్ గాను కొనసాగుతోంది.గాలిలో కాలుష్యానికి కారణమయ్యే వివిధ రకాల వాయువులు, రసాయనాల మిశ్రమాన్ని ఎంపిగా పేర్కొంటారు. వాయు కాలుష్యం కారణంగానే మన దేశంలో సగటున సంవత్సరానికి రూ. 2.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని నివేదికలు చెబుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో ఇది 1.36 శాతం. వాహనాల నుంచి పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, రసాయన వాయువులు, పరిశ్రమల నుంచి వెలువడే సల్ఫర్‌డైయాక్సైడ్, కార్బన్ డైయాక్సైడ్ కాలుష్యాలతో వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. పంట వ్యర్థాలను దగ్ధం చేయడంతో శీతాకాలంలో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు, గుండెజబ్బులు, అకాల మరణాలు సంభవిస్తున్నాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ప్రస్తుతం వాయు నాణ్యత పిఎంను 2.5 కంటే తగ్గించాలని లక్షంగా పెట్టుకుంది. ఈ లక్షంలో కనీసం 20నుంచి 40 శాతం వరకైనా 2026 నాటికి సాధించవలసి ఉంది. ఈ మేరకు లక్షాలను సాధించకపోతే ఢిల్లీలో ఎవరూ నివసించలేని దుర్భర పరిస్థితి దాపురిస్తుంది.

శారద పీఠానికి షాక్..

- హైదరాబాద్ కు మకాం మార్చేసిన స్వరూపనంద

విశాఖపట్టణం : విశాఖ శారదా పీఠానికి కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వైసిపి ప్రభుత్వం కేటాయించిన స్థల అనుమతిని రద్దు చేసింది. చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టీటీడీని ఆదేశించింది. దీంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. వైసిపి హయాంలో శారదా పీఠం కళకళలాడింది. పీఠాధిపతి స్వామి స్వరూపానంద కు ఎనలేని ప్రాధాన్యత లభించేది. ఆయన సిఫారసులకు జగన్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చేది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. అయితే స్వరూపానంద చేసిన యాగాలతోనే జగన్ కు అధికారం దక్కిందన్నది అప్పట్లో జరిగిన ప్రచారం. దీంతో వైసీపీ నేతల తాకిడి పీఠానికి పెరిగింది. ఏటా జరిగే పీఠం వార్షికోత్సవాలకు, పర్వదినాలకు విశాఖ శారదా పీఠానికి జగన్ వచ్చేవారు. అటు రాష్ట్ర ప్రభుత్వపరంగా ధార్మిక విషయాల్లో ఎటువంటి నిర్ణయం తీసుకోవాలన్నా.. స్వరూపానంద స్వామీజీ తప్పనిసరిగా ఉండాల్సిందే. అంతలా జగన్ తో స్వామీజీ అనుబంధం పెనవేసుకుపోయింది. అయితే అదే చదువుతో విశాఖలో వైదిక యూనివర్సిటీ కోసం భూమి కావాలని దరఖాస్తు చేసుకున్నారు స్వామి స్వరూపానంద. దీంతో 250 కోట్ల విలువ చేసే భూమిని.. 15 లక్షల రూపాయలకే అందించింది వైసీపీ సర్కార్. వైదిక యూనివర్సిటీ కోసం అని చెప్పిన ఆ భూమిని.. వాణిజ్య అవసరాల కోసం వినియోగించుకుంటామని శారదాపీఠం దరఖాస్తు చేసుకుంది. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఇంతలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. శారదాపీఠం కార్యకలాపాల విస్తరణ, సంస్కృత పాఠశాల ఏర్పాటుకు భూమి కేటాయించాలని పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి గత జగన్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ మేరకు భీమిలి మండలం కొత్తవలసలో సర్వే నెంబర్ 102/2లో 7.7 ఎకరాలు, 103.2లో 7.3 ఎకరాలు.. మొత్తం 15 ఎకరాల భూములను కేటాయించారు. ఆ సమయంలో ధర నిర్ణయించాలని అప్పటి ప్రభుత్వం అప్పటి కలెక్టర్ ను కోరగా.. రిజిస్ట్రేషన్ విలువ పరిగణలోకి తీసుకుని ఎకరాకు 1.8 కోట్ల రూపాయలకు ఇవ్వొచ్చని సిఫార్సు చేశారు. దాని ప్రకారం ప్రభుత్వానికి శారదాపీఠం సుమారు 30 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ, జగన్ సర్కార్ ఎకరం కేవలం లక్ష రూపాయలకే ఇచ్చేసింది. అంటే, 15 ఎకరాలను రూ.15 లక్షలకే ఇచ్చేశారు. దీనిపై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.విశాఖపట్నం భీమిలి బీచ్ రోడ్ లో గల భూములు ఎంతో విలువైనవని, కొత్తవలసలో ఎకరం ధర బహిరంగ మార్కెట్ లో 15 కోట్ల రూపాయల నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఉంది. ఆ లెక్కన శారదాపీఠానికి ఇచ్చిన భూముల విలువ చూసుకుంటే 250 కోట్ల నుంచి 350 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఇంత విలువైన భూములను శారదాపీఠానికి కారు చౌకగా ఇవ్వడం పట్ల పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీనిపై పలువురు కోర్టును సైతం ఆశ్రయించారు.అయితేఇప్పుడు అదే భూమి కేటాయింపు అనుమతులను రద్దు చేయాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించడం విశేషం.ఏపీలో ఫలితాలు వచ్చిన తర్వాత స్వామి స్వరూపానంద మాట్లాడారు. తనకు చంద్రబాబుతో మంచి సంబంధాలే ఉన్నాయని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనా దక్షుడని కూడా కొనియాడారు. గతంలో రాజమండ్రిలో ఆయన కోసం యాగం చేసినట్లు కూడా గుర్తు చేశారు. అయితే ఇదంతా విశాఖలో కేటాయించిన భూమికేనని ప్రచారం సాగింది. గత నాలుగు నెలలుగా ఈ భూమిపై కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో.. రకరకాల కామెంట్స్ వినిపించాయి. కూటమి ప్రభుత్వంలో సైతం స్వామీజీ లాబీయింగ్ పనిచేస్తుందన్న ప్రచారం జరిగింది. కానీ ఏకంగా చంద్రబాబు సర్కార్ స్వామీజీ కి షాక్ ఇచ్చింది. ఆ భూముల అనుమతులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.అయితే ఈ విషయాన్ని స్వామీజీ ముందుగానే గ్రహించినట్లు ఉన్నారు. ఏటా నాగుల చవితి నాడు స్వామి వారి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది నాగుల చవితి ఇక్కడే జరుపుకుని.. స్వామీజీ హైదరాబాద్ మకాం మారుస్తారని ప్రచారం సాగుతోంది. అక్కడ తెలంగాణలో శారద పీఠానికి కేసీఆర్ సర్కార్ 4 ఎకరాల భూమిని కేటాయించింది. కానీ ఈ భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో అక్కడ కార్యకలాపాలు ప్రారంభించాలని శారదాపీఠం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే 250 కోట్ల విలువ చేసే భూమి తిరిగి ప్రభుత్వానికి చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

విజయనగరం జిల్లాలో డయేరియా విలయ తాండవం

విజయనగరం : విజయనగరం జిల్లా గుర్ల మండలంలో డయేరియా విలయ తాండవం చేస్తుంది. వాంతులు, విరోచనాలతో నాలుగు రోజుల వ్యవధిలో ఏడుగురు మృతి చెందారు. ఇంకా గ్రామంలో డయోరియా అదుపులోకి రాలేదు. వంద మందికి పైగా రోగులు చికిత్స పొందుతున్నారు. డయోరియాను అదుపు చేసేందుకు అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి రోగులకు చికిత్స అందిస్తున్నారు. గుర్ల మండలంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయోరియాను అదుపు చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

ప్రస్తుతం ఇరవై రెండు మంది రోగులు జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరొక ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ కేజీహెచ్ కు తరలించారు. రోగులు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు చెబుతున్నారు వైద్యాధికారులు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 22 మంది, చీపురుపల్లి సిహెచ్సిలో 13 మంది, విజయనగరంలోని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో 15 మంది చొప్పున చికిత్స పొందు తున్నారు.

ఇంకా కొంతమంది తమ ఇళ్లల్లోనే వాంతులు, విరేచనాలతో మంచాలపై ఉన్నారు. మృతుల సంఖ్య పెరుగుతుండడంతో గ్రామస్తులు భీతిల్లుతున్నారు. గుర్ల, గోషాడ, పున్నపురెడ్డిపేట, కెల్ల, గూడెం, కోటగండ్రేడు గ్రామాల్లో డయేరియా కేసులు ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. గుర్ల గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతోంది. రోగులందరికీ డయేరియా నివారణ చికిత్స చేస్తున్నట్టు వైద్యాధికారులు చెబుతున్నారు. గ్రామంలో బోర్లు, కుళాయిల నీటి వాడకాన్ని నిషేదించారు.

క్లోరినేషన్ చేసిన నీటి ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నట్టు ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ ఉమాశంకర్ చెబుతున్నారు. ఈ గ్రామాన్ని చిన్నతరహార పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఉదయం సందర్శించారు. వైద్యాధికారులు, పంచాయతీరాజ్, ఖీచిూ అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వివిధ ఆసుపత్రుల్లో బాధితులకు అందిస్తున్న వైద్యసహాయంపై మంత్రికి డిఎంహెచ్ఐ ఎస్.భాస్కరరావు వివరించారు.

పారిశుధ్య నిర్వహణ పనులపై డిపిఒ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గ్రామంలో తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలపై మంత్రి అధికారులతో చర్చించారు. తాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై కూడా రిపోర్టులు సేకరించాలని మంత్రి ఆదేశించారు. మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి చెప్పారు.డయేరియా తో ఏడుగురు చనిపోవడం పై వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు. జిల్లా కేంద్రానికి పదిహేను కిలోమీటర్ల దూరంలో జరిగిన ఘటన దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

నాలుగు నెలలుగా వైద్యం పడకేసిందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. డయోరియా మరణాలన్ని ప్రభుత్వ మరణాలని, తక్షణమే బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రబలిన డయోరియా ఘటన పై ముఖ్యమంత్రి కార్యలయం కూడా వెంటనే స్పందించింది. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించింది.

జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూడా వెంటనే రంగంలోకి దిగి చర్యలకు చేపట్టారు. గుర్ల గ్రామాన్ని సందర్శించడంతో పాటు డయేరియా బాధితులను కూడా కలిసి పరిస్థితి పై ఆరా తీశారు. డయోరియా అదుపు చేసేందుకు అదనపు వైద్య సిబ్బందిని నియమించి గ్రామంలో క్లోరినేషన్ జరిపించారు. గ్రామంలో డయోరియా అదుపులోకి వచ్చే వరకు వైద్య ఉన్నతాధికారులు గ్రామంలో ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు.

రైలు బస్సు కావాలంటున్న కోనసీమ వాసులు

కాకినాడ : దేశంలోని అన్ని రాష్ట్రాలు టూరిజం పరంగా ఎలాంటి క్రొత్త కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తుంటే ఏపీలో మాత్రం చేతిలో ఉన్న ఒక గొప్ప అవకాశాన్ని రైల్వే పక్కన పెట్టేస్తుంది. అదే " రైలు బస్సు". రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంకెక్కడా లేని అరుదైన " రైలు బస్సు" నిన్న మొన్నటి వరకూ ఏపీలో తిరిగేది. అయితే కరోనా పేరు చెప్పి దానిని రద్దు చేసింది డిపార్ట్మెంట్.కోనసీమకు రైలు తేవాలని దివంగత లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి చేసిన కృషి ఫలితంగా కాకినాడ నుంచి కోటిపల్లి వరకూ రైల్వే లైన్ ఏర్పడింది. అక్కడి నుంచి గోదావరి మీదుగా బ్రిడ్జి నిర్మించి నర్సాపూర్‌కు లింక్ ఏర్పాటు చేస్తే కోనసీమకు రైల్వే లైన్ వచ్చేసినట్టే. అయితే ఈ లోపే ప్రమాదవశాత్తు బాలయ్య మరణించారు. దీంతో కోటిపల్లి- నరసాపురం పనులు నెమ్మదించాయి. ఆ టైం గ్యాప్ లో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు ఆల్రెడీ ఏర్పడి ఉన్న రైల్వే లైన్ పై రైలు బస్సు తిరిగేది. 77271 నెంబర్ గల ఈ రైలు బస్సు కాకినాడలో ఉదయం 9:30కు మొదలై కొవ్వాడ, వాకాడ, వేలంగి, ద్రాక్షారామం, రామచంద్రపురం మీదుగా ప్రయాణించి ఉదయం 11:30కు కోటిపల్లి చేరుకునేది. కాకినాడ నుంచి కోటిపల్లి మధ్యలో 8 స్టేషన్‌లలో ఆగేది. ఈ ట్రైన్ ప్రయాణ దూరం 45 కిలోమీటర్లు. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు బస్సు (77272) 12 గంటలకు కోటిపల్లిలో బయలుదేరి రెండు గంటలకు కాకినాడ చేరుకునేది.అసలు ఈ "రైలు బస్సు" చూడడానికే చాలా ముద్దుగా ఉండేది. దీనికి టికెట్లు రైలు బస్సు లోపలే ఇచ్చేవారు. దీన్ని నడిపే డ్రైవరే టికెట్లు ఇచ్చుకోవాలి. అలాగే తనే దిగి వెళ్లి రైలు గేటు వేసుకుని రైలు బస్సు ముందుకు వెళ్లిన తర్వాత వెనక్కి వచ్చి గేటు తెరవాలి. ఇలా పచ్చని పొలాల మధ్య కోనసీమ అందాలు చూస్తూ రైలు బస్సులో ప్రయాణించడం భలే ఉండేది. అప్పట్లో కాకినాడ నుంచి కోటిపల్లికి బస్సు చార్జి 30 రూపాయలు. రైలు బస్సు ఛార్చ్ మాత్రం పది రూపాయలే. పైగా అప్పట్లో రోడ్లు పెద్దగా బాగుండేవి కావు. దానితో చిరు వ్యాపారులు రైలు బస్సును ఆశ్రయించేవారు. రాను రాను రైలు బస్సు కెపాసిటీ చిన్నది కావడం, వచ్చే ఆదాయం తక్కువ కావడంతో దక్షిణ మధ్య రైల్వే "రైలు బస్సు" ను పలమార్లు రద్దు చేసింది. ఈ లోపు కరోనా రావడంతో "రైలు బస్సు " పూర్తిగా రద్దు అయ్యింది." రైలు బస్సు"ను మళ్ళీ ప్రారంభించాలని ఉన్నా దానిపై వచ్చే ఆదాయం రైలు బస్సు నడపడానికయ్యే ఖర్చు కంటే తక్కువ వస్తుందని అందుకే దానిని రివైవ్ చేయడం లేదని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌చెందిన నుస్రత్ మంద్రుపకర్ తెలిపారు. ప్రస్తుతం కాకినాడ ఎంపీ ఉదయ్, ఏపీ టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ, కాకినాడ పక్కనే ఉన్న పిఠాపురం ఎమ్మెల్యే జనసేన చేతిలోనే ఉన్నాయి. కేంద్రంలో జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలుకుబడి చాలా ఎక్కువే. కనుక ఒక్కసారి జనసేన దృష్టి పెడితే కాకినాడ- కోటిపల్లి "రైలు బస్సు" మళ్ళీ పట్టాలెక్కుతుంది. కరోనా తర్వాత ఉధ్ధృతమైన సోషల్ మీడియా ప్రభంజనం అంతకు ముందు లేదు. అందువల్ల "రైలు బస్సు" గోదావరి జిల్లాల బయట పెద్దగా పాపులర్ కాలేదు. ఇప్పుడు దాన్నేమళ్ళీ స్టార్ట్ చేసి టూరిజం పరంగా పబ్లిసిటీ చేస్తే అటు రైల్వేకు ఆదాయం ఇటు రాష్ట్రానికి పర్యాటకం పరంగా మంచి పేరు రావడం ఖాయం.

వ్యాపారస్థుల నిరసన

సికింద్రాబాద్ రోడ్ ఎక్కిన వ్యాపారస్తులు సికింద్రాబాద్.. రాజీవ్ రహదారిపై నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ల విస్తీర్ణాన్ని 100 ఫీట్లు కుదించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు,దుకాణదారులు ర్యాలీ చేపట్టారు. ద

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 200 ఫీట్ల రహదారి విస్తీర్ణాన్ని 100 ఫీట్లకు కుదించాలని దుకాణదారులు స్థానికులు ఖార్కనలోని కేవఫ్సి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు 200 ఫీట్ల రహదారి విస్తీర్ణం చేస్తే తమ దుకాణాలు ఇళ్ళను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచించాలని కోరుతున్నారు

సంక్రాంతి సినిమాలపై

నాగవంశీ కామెంట్స్

- తప్పుగా ప్రసారం చేసారని ఆవేదన

DEVARA
PART 1

సంక్రాంతికి విడుదల కానున్న సినిమాలపై ఇటీవల నిర్మాత నాగవంశీ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. 'సంక్రాంతికి పోటీ ఉండదు' అని చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఆయన క్లారిటీ ఇచ్చారు. తన కామెంట్స్‌ను కొందరు తప్పుదోవ పట్టించారని అసహనం వ్యక్తం చేశారు. 'సంక్రాంతికి ఆరు సినిమాలు వస్తాయి కదా.. పోటీ ఎక్కువగా ఉంటుందా..? అని అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పాను. ఈసారి అన్ని సినిమాలు రావు. వచ్చినా.. పెద్దగా కాంపిటీషన్ ఉండదు అన్నాను. ఆ కామెంట్‌ను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారు. 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి వస్తుందని.. ఆ సినిమా మాకు పోటీ కాదని చెప్పినట్లు క్రియేట్ చేశారు. ఇందులో ఏమైనా అర్థముందా?. ఈసారి సంక్రాంతికి ఆరు సినిమాలు రావు.. మూడు వస్తాయి. ఇలా విడుదలవడం ఇండస్ట్రీలో సహజమే. నేను ఇచ్చిన ఈ స్టేట్‌మెంట్‌ను సోషల్ మీడియాలో వాళ్లకు అనుకూలంగా రాసుకున్నారు. ఒక ప్రొడ్యూసర్‌గా నేను మరొకరి సినిమా హిట్ కాకూడదని ఎందుకు కోరుకుంటాను?. తర్వాత నేను కూడా ఆ హీరోతో పనిచేయాల్సి వస్తుంది కదా.. ఈ విషయాన్ని ఎందుకు అర్థం చేసుకోలేరు' అని అసహనం వ్యక్తం చేశారు.రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో ప్రచారంలో భాగంగా ఇటీవల ఇందులోని 'రా మచ్చా.. ' పాటను విడుదల చేశారు. తాజాగా ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించడమే కాకుండా.. గ్లోబల్‌స్థాయిలో మెరుస్తోంది. దక్షిణా కొరియా సింగర్, డ్యాన్స్ కొరియోగ్రాఫర్ పార్క్ మిన్ తన బృందంతో కలిసి ఈ పాటకు స్టెపులేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన వారంతా 'విడుదలకు ముందే ఈ సినిమా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది' అని కామెంట్ చేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దీపావళికి దీని టీజర్ వచ్చే అవకాశం ఉంది.

23న ప్రభాస్ బర్త్‌డే వేడుకలు

- భారీ ఏర్పాట్లలో అభిమనా సంఘాలు



ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. గతేడాది సలార్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఇతడు.. లేటెస్ట్‌గా కల్కి 2898 ఏడీతో మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సీక్వెల్స్ రానున్నాయి. అయితే సినిమాలతో పాటు ప్రభాస్ మరో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డే కావడంతో ఇప్పటినుంచే వేడుకలు మొదలుపెట్టారు అభిమానులు. ఇక బర్త్‌డే రోజు అతడు నటించే సినిమాల నుంచి అప్‌డేట్‌లు కూడా రానున్నాయి. ఇదిలావుంటే డార్లింగ్ బర్త్‌డే కానుకగా రాజాసాబ్ నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయబోతు న్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్ర కథానాయకుడు ప్రభాస్ వేదికలపై చాలా తక్కువ మాట్లాడతారు. ఇక ఇంటర్వ్యూలు, టాక్ షోలకు రావడం కూడా అరుదే. అలాంటిది చాలా రోజుల తర్వాత 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిని గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న 'నా ఉచ్ఛ్వాసం కవనం ' కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు. 'లిరిక్ దాని అందం. అర్థం. రాసేవాళ్లకు ఉన్న విలువ ఏంటో తెలియజెప్పిన వ్యక్తి 'సిరివెన్నెల' అని కొనియాడారు. ఆదివారం ఉదయం 9గంటలకు ఈటీవీలో ఈ కార్యక్రమం ప్రసారం కానుంది. ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లోనూ స్ట్రీమింగ్ కానుంది.

బాధల్లో మేముంటే..

మీకు రీల్సా ?

- సోషల్ మీడియా వేదికగా కిచ్చా సుదీప్ కూతరు కామెంట్స్

నటుడు కిచ్చాసుదీప్ తల్లి సరోజా సంజీవ్ ఆదివారం కన్నుమూశారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె మరణంపై కిచ్చా సుదీప్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. సుదీప్ కుమార్తె శాన్వీ కూడా తన ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. అంత్యక్రియల్లో మీడియా వ్యవహరించిన తీరుపై శాన్వీ ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు దారుణంగా ప్రవర్తించారన్నారు. నాయనమ్మతో దిగిన ఫొటోను పంచుకున్న శాన్వీ 'నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా' అని క్యాప్షన్ పెట్టారు. వారి బాధకంటే రీల్స్‌కు ప్రాధాన్యమిచ్చిన కొందరు వ్యక్తులు అంత్యక్రియలకు ఎలా అంతరాయం కలిగించారో వివరించారు. 'నాయనమ్మను కోల్పోయిన దుఃఖంలో ఉంటే.. కొందరు వ్యక్తులు నా మొహంపై కెమెరాలు పెట్టారు. బాధతో ఉన్న వ్యక్తిపై ఇంత అమానుషంగా ప్రవర్తిస్తారని నాకు ఇప్పటి వరకు తెలియదు. వారి కారణంగా నేను నాయనమ్మకు సరైన సెండాఫ్ ఇవ్వలేకపోయాను. నాన్నతో కూడా వారు అలానే ప్రవర్తించారు. ఆయన ఏడుస్తుంటే.. జనాలు ఆయన్ని నెట్టేశారు. కొందరు ఆయన మీద పడి లాగడం మొదలుపెట్టారు. మరికొందరు ఆయన్ని ఫొటోలు తీశారు. వారికి రీల్స్‌పై ఉన్న శ్రద్ధ మరొకరి భావోద్వేగా లను అర్థంచేసుకోవడంలో లేదు' అని శాన్వీ రాసుకొచ్చారు. తన తల్లి మరణాన్ని గుర్తుచేసుకుంటూ సుదీప్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'ఇన్నిరోజులూ మనిషి రూపంలో నా పక్కన తిరిగిన దేవత మా అమ్మ. ఆమె నా గురువు. నా మొదటి అభిమాని. నేను ఎలా నటించినా ఇష్టపడేది. ఇప్పుడు ఆమె ఓ అందమైన జ్ఞాపకం మాత్రమే. 24 గంటల్లో అంతా మారిపోయింది. నేను అనుభవిస్తున్న బాధను వ్యక్తపరచడానికి మాటలు రావడం లేదు. ఆమె లేదనే విషయాన్ని నేనింకా అంగీకరించలేకపోతున్నా. ఇకపై నాకు 'గుడ్ మార్నింగ్ కన్నా' అనే మెసేజ్ రాదు. శుక్రవారం చివరిసారి మెసేజ్ పెట్టింది. శనివారం బిగ్‌బాస్ షూటింగ్‌లో ఉన్నప్పుడు ఆమె ఆసుపత్రిలో చేరినట్లు ఫోన్ వచ్చింది. డాక్టర్లతో మాట్లాడి షో వేదికపైకి వెళ్లాను. మనసులో ఎంత బాధ ఉన్నా షూటింగ్ చేశా. షూటింగ్ అయిపోయాక ఆసుపత్రికి వెళ్లేసరికి ఆమెను వెంటిలేటర్‌పై ఉంచారు. ఆమె స్పృహలో ఉన్నప్పుడు చూడలేకపోయాను. ఆదివారం ఉదయం ఆమె శాశ్వతంగా దూరమైంది. చూస్తుండగానే కొన్ని గంటల్లో అంతా మారిపోయింది. నేను షూటింగ్‌కు వెళ్తున్నప్పుడు నన్ను హత్తుకొని జాగ్రత్తలు చెప్పిన మా అమ్మ.. కొన్ని గంటల్లోనే లోకాన్ని విడిచి వెళ్లిపోయింది' అని కిచ్చా సుదీప్ తన బాధను వ్యక్తం చేశారు.

పెళ్లిపనులతో

నటి శోభిత బిజీ

- మొదలైన హాల్దీ కార్యక్రమం

తెలుగు నటి శోభితా ధూళిపాళ్ల తన పెళ్లి పనులు మొదలుపెట్టింది. టాలీవుడ్ నటుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. సమంతతో విడిపోయిన అనంతరం శోభితాతో ప్రేమలో పడ్డాడు నాగా చైతన్య. రీసెంట్‌గా వీరి ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. నవంబర్‌లో వీరి పెళ్లి జరుగనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన పెళ్లికి సంబంధించి ఇప్పటినుంచే పనులు మొదలు పెట్టింది ఈ భామ. తాజాగా తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే పసుపు దంచడం దగ్గరికి వచ్చిందంటే పెళ్లి కూడా త్వరలోనే ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే.. లవ్ సితార అంటూ రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది శోభితా ధూళిపాళ్ల (÷ూనీశితతిబిజీ ఆతబీ÷తూజ్గీ÷జీ). ఈ చిత్రం ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. నాగ చైతన్య విషయానికి వస్తే.. ప్రస్తుతం చందూ మొండేటితో తండేల్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుంది.

చాలాకాలం తరవాత సలోని సందడి

- మట్కా సినిమాతో కమ్ బ్యాక్



రాయే రాయే రాయే రాయే రాయే సలోని జాము రాతిరేలా సందుచూసి జంప్ జిలాని అంటూ కుర్రకారుని ఉర్రుతలు ఊగించిన టాలీవుడ్ భామ సలోనీ చాలా రోజులకు తెరపై కనిపించబోతుంది.

ఆమె కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మట్కా. వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నుంచి తాజాగా సలోని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో సలోని పద్మ అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు పలాస 1978 సినిమా ఫేం కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

సోషల్ మీడియాలో

మంత్రగత్తెల వ్యాఖ్యలు

మహిళల స్వేచ్ఛా స్ఫూర్తి అంటూ కంగనా కామెంట్స్

విలక్షణమైన నటన, వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడు సోషల్ మీడియాలో కంగనా రనౌత్.. హల్ చల్ చేస్తుంటారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకి పరిచయమైనా కంగనా బాలీవుడ్ చిత్రాలతో, పొలిటికల్ కామెంట్స్ తో అందరికి పరిచయమే. ప్రస్తుతం ఆమె నటించి దర్శక నిర్మాతగా వ్యవహరించిన 'ఎమర్జెన్సీ' చిత్రం విడుదలకు సంబంధించిన వివాదం నడుస్తుండగా, ఆమె మరో పోస్ట్ తో వార్తల్లో నిలిచారు. మరో వైపు దీనికి స్టార్ హీరోయిన్ సమంత కూడా మద్దతు తెలిపింది. తాజాగా ఒక సోషల్ మీడియా వినియోగదారుడు 'మంత్రగత్తెలకు భయపడవద్దు.. వారిని కాల్చిన వారికి భయపడండి' అంటూ పోస్ట్ చేయగా అది వైరల్ అయ్యింది. ఈ పోస్ట్ రిప్లైగా కంగనా ఒక పోస్ట్ ని కోట్ చేసింది. 'మంత్రగత్తెలు తమ ఉన్నత స్వభావానికి, అంతర్ దృష్టికి ప్రసిద్ధి. వారు స్వేచ్ఛా స్ఫూర్తితో అనుసంధానించబడిన మహిళలు. లొంగని సంకల్ప శక్తి , హద్దులను ఛేదించాలనే అనియంత్రిత కోరికతో ఉంటారు. రహస్యంగా భయపడే పంజరంలో ఉన్నవారిని శపించబడిన వారిని బెదిరించే విచ్. ప్రతిభావంతులైన వ్యక్తులకు కొన్ని దుష్ట శక్తులు ఉన్నాయని వారిని బూడిద చేయాలని విశ్వసిస్తారు. దుఃఖం చాలా రూపాల్లో ఉంది. అసూయ అనేది అన్నింటికంటే దయనీయమైనది.

మీరు అసూయపడాలని లేదా ప్రేరణ పొందాలని ఏదో ఒకటి ఎంచుకోవచ్చు.. కానీ తెలివిగా ఎంపిక చేసుకోండి.. ప్రేరణ పొందాలని ఎంచుకునే వారు తదుపరి ఎంపికల్లో విజయం సాధిస్తారు. పంజరాన్ని విచ్ఛిన్నం చేసి విముక్తి పొందండి. ఇలానే నేనొక మంత్రగత్తె' అని కంగనా రాసుకొచ్చింది. దీనికి హీరోయిన్ సమంత మద్దతు తెలుపుతూ.. తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ప్రకటించింది. ప్రస్తుతం ఆమె నటించి దర్శక నిర్మాతగా వ్యవహరించిన ఎమర్జెన్సీ చిత్రం విడుదలకు సంబంధించిన వివాదం నడుస్తోంది. సెన్సార్ పరంగా ఇబ్బందులు నెలకొన్న విషయం తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో ఒక నిర్ణయానికి రావాలని ముంబై హైకోర్టు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఇటీవల ఆదేశించింది. దీంతో ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా చిక్కులు తొలగలేదని భావిస్తున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శం

- రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు ఉచిత న్యాయ సహాయం

- శ్రీశైలానికి చెందిన లాయర్ మహేష్ మునిపాటి

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తానని శ్రీశైలానికి చెందిన లాయర్ మహేష్ మునిపాటి అన్నారు. ఏపీ బార్ కౌన్సిల్లో లాయర్ గా తన పేరు నమోదు చేసుకున్న సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు. దళితులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తూ న్యాయ సహాయాన్ని అందిస్తానని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తనకు ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్ విజయ్ రాయల్,ప్రజా సంఘాలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ మహేశ్ కు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ని గెలిపించండి : జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ .

మంథని (ప్రశ్న న్యూస్) నేడు జెడ్ పి హెచ్ స్ మంథని గర్ల్స్ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పి ఆర్ టి యు ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ...ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల అందరు ఉపాధ్యాయులు ఓటరు నమోదు చేసుకోవాలని ,53 ఏళ్లుగా ఉపాధ్యాయులకు అనేక జిఓ లు తెచ్చి ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న పి ఆర్ టి యు ఎస్ టి ఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు..ఇంకా ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు దొంతుల కుమార్ ఉపాధ్యక్షులు ఉమా మహేష్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు పరంజ్యోతి ,వరలక్ష్మి, మాధవి, భరత్ రెడ్డి, శేషాద్రి ,శ్రీకాంత్, విజయ్ కుమార్ ,కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి..

SRI METTU SAIKU

మంథని (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో ఫిషరిష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి గత శనివారం మంథని మండలానికి సంబంధించిన ఉచిత చేప పిల్లల పంపిణీ సందర్భంగా చిన్నసైజ్ నాణ్యత లేని చేప పిల్లలను పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకొని గత సంవత్సం నుండి పెండింగ్ లో ఉన్న మంథని (%ఖ%8) సొసైటీ కి సంబంధించిన నూతన సభ్యత్వాలను త్వరగా మాకు అందించాలని రాష్ట్ర చైర్మన్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది...పోతరవేని క్రాంతి కుమార్ డైరెక్టర్ జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యక్రమంలో ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు

పోచమ్మ వాడకు చెందిన బిక్షపతి కొడుకు సూర్య వర్ధన్ గంజాయితో దొరికినాడు

మంథని (ప్రశ్న న్యూస్) తేదీ 21-10 -2024 రోజున మధ్యాహ్నం అందాద 12.30 గంటల సమయంలో నాకు నమ్మదగిన సమాచారం మేరకు ఒక వ్యక్తి నిషేధిత గాంజా అక్రమంగా కలిగి ఉన్నాడని సమాచారం రాగా నా సిబ్బంది యుక్తంగా నేను స్థానిక మంథని బస్ డిపో దగ్గరికి వెళ్లి అక్కడ ఉండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ,తన చేతిలో బ్లాక్ కవర్తో మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా మేము అట్టి వ్యక్తిని పట్టుకొని పరిశీలించగా అతను వద్ద గల బ్లాక్ ప్లాస్టిక్ కవర్ ఉండి అందులో బ్లూ కలర్ కవర్ దానిలో ఎండిపోయిన ఆకులు, పువ్వులు ఘాటైన వాసనతో కనిపించాయి. అతన్ని విచారించి ఏంటిదని అడగగా గంజాయి అని తెలిపినాడు.అతని పూర్తి వివరాలు తతెలుసుకునగా కుదుదుల సూర్య వర్ధన్ తండ్రి పేరు బిక్షపతి వయస్సు 21 సంవత్సరాలు కులం మున్నూరు కాపు వృత్తి విద్యార్థి ,పోచమ్మ వాడ మంథని అని తెలిపినాడు. గత కొన్ని రోజుల నుండి తనకు పరిచయస్తులైన 1.తైడల సురేష్ 2.పెండ్యాల సునీల్ 3.ఆసంపల్లి తరుణ్ 4.లక్క రవివర్మలను గత కొంతకాలంగా గంజాయికి అలవాటు పడి తాగుతున్నాము అని మేము గతంలో కూడా కొనుక్కొని వచ్చి తాగినాము అని తెలిపినాడు. మేము తల కొన్ని రూపాయలు చొప్పున జమ చేసి జమచేసి ఇట్టి డబ్బులతో నేను మహారాష్ట్రలోని చంద్రపూర్ కి వెళ్లి నాకు ఇదివరకే తెలిసిన కార్తిక్ అనే వ్యక్తి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి ఈరోజు మధ్యాహ్నం సమయంలో గంటలకు గంజాయి తాగడానికి అని నేను శ్రీపాద కాలనీకి వెళ్లి స్థల నిర్ణయించి మిగతా నాలుగు స్నేహితులను పిలుదామని అనుకొని వెళ్తుండగా స్థానిక మంథని బస్ డిపో వద్ద పోలీసు వారిని చూసి నేను భయపడి పారిపోతుండగా వారు నన్ను పట్టుకున్నారు అని తెలిపినాడు.దానితో కేసు నమోదు చేయనైనది విద్యార్థి యువత ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసిన, సేవించిన అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును.

రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు. చేయాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ - ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

మంథని (ప్రశ్న న్యూస్) జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ అన్నారు.సోమవారం అడిషనల్ కలెక్టర్ . సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో పెద్దపల్లి సర్కిల్లోని 4 మండలాల పరిధిలోని దాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.పెద్దపల్లి సర్కిల్ లోని పెద్దపల్లి, ధర్మారం, శ్రీరాంపూర్, ఓదెల మండలాలలో ఏర్పాటు చేస్తున్న 101 కొనుగోలు కేంద్రాలలో చేస్తున్న ఏర్పాటుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భ అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని , కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పగడ్బందీగా ధాన్యం కొనుగోలు

కేంద్రాలు నిర్వహణ

- నేటి వరకు 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం 497 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు సోమవారం సమీకృత కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు-89 మరియు దొడ్డు ధాన్యం 408 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగిందని చెప్పారు.ఈరోజు నాటికి 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం కూడా జరిగింది. ఈ సారి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించటానికి జిల్లాలో మిల్లులు తక్కువగా ఉన్నందున మరియు గత సీజన్లలో తీసుకున్న ధాన్యం సరిఅయిన సమయంలో బియ్యం అప్పగింత పూర్తి చేయలేక పోయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు జరపటం లేదు కాబట్టి జిల్లాలో ధాన్యం నిల్వ చేయటానికి గోదాముల అవసరం ఏర్పడింది. గౌరవ కమిషనర్ సివిల్ సప్లయిస్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం నిల్వ చేయుటకు ఖాళీ ఉన్న గోదాముల ఎంపిక చేయనున్నాము. ఈ గోదాములలో ధాన్యం నిల్వ పూర్తిగా పౌర సరఫరాల సిబ్బంది చే నిర్వహించే అవకాశం ఉన్నందున ధాన్యం నాణ్యతా ప్రమాణాల ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా లేని ధాన్యం కొనుగోలు చేసి అటు రైతులను మరియు ఇటు అధికార యంత్రాంగాన్ని ఇబ్బంది పెట్టకూడదని ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. ఒకవేళ ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు భావిస్తే అట్టి ధాన్యం లారీలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిప్పి పంపటం జరుగుతుందని వివరించారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది తప్పనిసరిగా శుభ్రపరిచిన మరియు నాణ్యతా ప్రమాణాల ధాన్యం కొనుగోలు చేయాలి. ఒకవేళ తిప్పి పంపే అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు చేస్తే అట్టి ధాన్యం లారీల రవాణా చార్జీలను కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ నుండి రికవరీ చేయటమే కాకుండా అట్టి సిబ్బంది పై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, చెప్పారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులు తెలియజేసే సూచనలు, ఆదేశాలు తప్పకుండా పాటించాలని అన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కాంటా వేస్తామని ధాన్యం శుభ్రపరచాలని రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశాము అని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు .

ఈ నెల 23న మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి, జి. కృష్ణ పిలుపు

కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా 3వ మహా సభలను నీలం రాజశేఖర్ రెడ్డి భవన్, కాప్రాలో నిర్వహిస్తున్నట్లు జి. కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 15 మండలాల నుండి బీసీ ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో మహా సభలకు హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర బాద్యులు, ఎన్.బాలమల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు పాల్గొననున్నారు. ముఖ్యంగా సమావేశంలో బీసీ సమస్యలపై చర్చించి భవిషత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ ల్లో గత 7, 8 నెలల నుండి అధికారుల పాలనతో ప్రజాభీవృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కుంటు పడుతు న్నాయని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు. బీసీ ల అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశల కోసం, తదితర సమస్య పరిస్కారం కోసం సమావే శంలో చర్చింది భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లాలోని మండల, గ్రామాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నెల 23 న నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ కాప్రలో జరుగు బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలనీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి జి. కృష్ణ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన.. రైతులను హరిగోశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవ్వక తప్పదు

- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు

REDMI NOTE 13 5G

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని సోమవారం నాడు మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్కు రైతు భరోసా లేనట్టే. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌర్ శంకర్ ఆరోపించారు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు పక్ష నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఎకరానికి 7, 500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని పేర్కొన్నరు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని అన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూపెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. రైతు భరోసాకుడబ్బులులేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు.పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారు. కాంగ్రెస్ పార్టీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు.ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరి శంకర్, తాజా మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, తాజా మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, టిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు రవితేజ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్, మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి , కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరే రవీందర్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సొసైటీ చైర్మన్లు వార్డ్ మెంబర్స్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- కుషాయిగూడ ఏసీపీ మహేష్

Lions International
MJ REGION
MEGA HEALTH
HEALTH CMP
REGION LEVEL
FREE ME

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రాలో లైన్స్ క్లబ్ ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఏసిపి మహేష్, లైన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని కుషాయిగూడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మహేష్ తెలిపారు.పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రీ ట్వంటీ సి డిస్టిక్, మనోజ్ రీజియన్, సన్ సీడ్ ఆసుపత్రి ఎండి డాక్టర్ అన్వేష్, సంయుక్తా ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు అధికారులకు సిబ్బందికి ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపు ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు కొనసాగుతాయి అన్నారు. అమరులైన పోలీసుల ఆత్మ శాంతి కొరకై సమాజంలో అవగాహన కల్పించే క్రమంలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు లైన్స్ క్లబ్ వారు పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఇన్స్పెక్టర్ అంజయ్య,320%ఎ% సి జిల్లా గవర్నర్ కృష్ణ ప్రసాద్, వాయిస్ డిస్టిక్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి రీజన్ చైర్పర్సన్ మనోజ్, ప్రోగ్రాం కన్వీనర్ జిల్లా పిఎస్టి ఫోరం, లయన్ మండా సురేష్, మెగా హెల్త్ క్యాంప్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, మెగా హెల్త్ క్యాంప్ డి సి కృష్ణారావు, రామ కోటేశ్వరరావు, శ్రీనివాస్ గడియారం గణేష్, రవికుమార్, సత్యనారాయణ, లయన్ విజయ్ కుమార్ గౌడ్, లయన్ రాఘవరెడ్డి, దత్తు, కుషాయిగూడ అడ్మిన్ ఎస్ఐ వెంకన్న, సబ్ ఇన్స్పెక్టర్లు, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి,శ్రీదేవి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క 'నిమిషం' సారూ

– ఆ ఒక్క 'నిమిషం' ఏళ్ల కలను చిదిమేసింది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఒక్క నిమిషం.. ఒకే ఒక్క నిమిషం వారి కలను చిదిమేసింది. కన్నవారిని ఉన్న ఊరిని వదిలి పుస్తకాలతో కుస్తీ పడుతూ ప్రభుత్వ అధికారులుగా స్థిరపడాలన్న వారి ఆశలపై నీళ్లు చల్లింది. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కాగా వివిధ కారణాలతో నిమిషం ఆలస్యంగా వచ్చిన వారిని అధికారులు అనుమతించలేదు. మధ్యాహ్నం 2 గంటలకు అన్నీ పరీక్షా కేంద్రాల గేట్లను అధికారులు మూసేశారు. దీంతో తమను పరీక్షకు అనుమతించాలని కన్నీటితో వేడుకున్నా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో ఓ పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థి రోదిస్తూ తనను లోపలికి పంపించాలని గేటు పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఇలా తొలి రోజు కొన్ని చోట్ల గుండెలు పిండేసే దృశ్యాలు కనిపించాయి. ఎంత వేడుకున్నా ఫలితం లేకపోవడంతో చివరకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు నిరాశగా వెనుదిరిగారు.

గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు..

సికింద్రాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన ఓ అభ్యర్థి తనను లోపలికి పంపించాలని అధికారులను వేడుకున్నాడు. అయినా నిబంధనల ప్రకారం పోలీసులు అతన్ని అనుమతించలేదు. దీంతో గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు పరుగులు పెట్టాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో చోట, ఓ మహిళా అభ్యర్థిని నిమిషం ఆలస్యంగా రాగా అధికారులు అనుమతించలేదు. దీంతో గేట్లు పట్టుకుని కన్నీటితో తనను అనుమతించాలని వేడుకుంది. అయినా, పోలీసులు లోపలికి అనుమతించలేదు.

అమ్మ కన్నీటిని చూసి..

గ్రూప్ – 1 పరీక్షా కేంద్రానికి నిమిషం ఆలస్యంగా వచ్చిన ఓ అభ్యర్థినిని అధికారులు లోపలికి అనుమతించలేదు. దీంతో పరీక్ష రాయలేకపోయానని ఆమె ఏడుస్తూ సొమ్మసిల్లి పడిపోయారు. ఈ క్రమంలో పోలీసు సిబ్బంది ఆమెకు సపర్యలు చేశారు. ఈ దృశ్యాన్ని చూసిన సదరు అభ్యర్థిని బిడ్డ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ దృశ్యం అక్కడి వారిని కదిలించింది.

శభాష్.. పోలీస్

అటు, కొన్ని కేంద్రాల్లో పోలీసులు అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా సాయం చేశారు. దుండిగల్‌లో ఓ అభ్యర్థిని పొరపాటున తన పరీక్షా కేంద్రానికి కాకుండా వేరే పరీక్షా కేంద్రానికి వెళ్లింది. దీంతో కన్నీళ్లు పెట్టుకోగా అక్కడే విధులు నిర్వహిస్తోన్న ఓ పోలీస్ సిబ్బంది విషయం తెలుసుకుని ఆ అభ్యర్థినిని తన బైక్‌పై ఆమె పరీక్షా కేంద్రానికి సకాలంలో తీసుకెళ్లారు. దీంతో పోలీస్ సిబ్బందిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, కీసరలో అభ్యర్థి పరీక్షా కేంద్రానికి రావడం ఆలస్యం కావడంతో.. ఇది గమనించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అతన్ని పెట్రోలింగ్ వాహనంలో గీతాంజలి ఇంజినీరింగ్ పరీక్షా కేంద్రానికి సకాలంలో తీసుకొచ్చారు. దీంతో ఆ అభ్యర్థి సజావుగా పరీక్ష రాయగలిగారు.

ప్రశాంతంగా ముగిసిన పరీక్ష

రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు క్వాలిఫై కాగా వీరిలో అత్యధికులు పరీక్షకు హాజరయ్యారు. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమైంది.

తొలి రోజు జనరల్ ఇంగ్లీష్ పేపర్ పరీక్ష నిర్వహించారు. మంగళవారం నుంచి ఈ నెల 27 వరకూ వివిధ సబ్జెక్టుల ప్రకారం పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు వాయిదా వేయాలంటూ ఆందోళనలు కొనసాగుతోన్న క్రమంలో పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. అన్నీ కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. పరీక్ష గది, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పరిస్థితిని సమీక్షించారు. హైదరాబాద్ జిల్లాలో 5,163 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 4,896 మంది హాజరయ్యారు. అటు, గ్రూప్ 1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలు స్పష్టంగా చెప్పిందని అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. పలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని ఉన్నత న్యాయస్థానానికి సూచించింది.

చెప్పింది గుర్తు పెట్టుకుని పని చెయ్యండి

– అధికారులతో డీసీఎం పవన్ కల్యాణ్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్ల ప్రాంతంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను రిపీట్ కాకుండా చూసుకుంటామని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు, స్థానిక ప్రజలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లాలోని గుర్ల ప్రాంతంలో సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్ సీలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. డయేరియా వ్యాధి వ్యాప్తి, ఆ వ్యాధికి సంబంధించిన కారణాలపై వైద్య శాఖ అధికారులు నుండి పవన్ కళ్యాణ్ వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. డయేరియా బాధితులకు ఎలాంటి వైద్య చికిత్స అందించాలన్నా మరో ఆలోచన లేకుండా వారికి మెరుగైన చికిత్స అందించాలని, ఆ విషయంలో ఎవ్వరూ నిర్లక్షంగా వ్యవహరించకూడదని విజయనగరం జిల్లా వైద్యశాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు నెల్లిమర్ల మండలంలో ఎస్ఎస్ఆర్ పేట వద్ద తాగునీటి పథకాన్ని డీసీఎం పవన్ కళ్యాణ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో తాగునీటి వ్యవస్థ ఎలా ఉంది అంటూ పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారుల నుంచి వివరాలు సేకరించారు. విజయనగరం జిల్లాలో గుర్ల ప్రాంతంలో డయేరియా వ్యాధి వ్యాపించడంతో సంబంధిత అధికారులతో పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమావేశం కానున్నారు. సోమవారం సాయంత్రం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొన్ని శాఖల అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వైద్య శాఖ అధికారులకు పలు సూచనలు చేసే అవకాశం ఉందని తెలిసింది. విజయనగరం జిల్లాలో డయేరియా వ్యాధి వ్యాపించడంతో ఇప్పటికే ఏడు మంది చనిపోయారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పిన విషయం తెలిసిందే. గత వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి వ్యవస్థ, డ్రైనేజీల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చెయ్యడం వలనే గుర్ల ప్రాంతంలో డయేరియా వ్యాధి తాండవం చేసిందని, ఈ పాపం వైసీపీ నాయకులదే అని రెండు రోజుల క్రితం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

హైడ్రా కూల్చివేతల్లో నెక్ట్స్..

– రంగనాథ్ కీలక ప్రకటన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైడ్రా తెలంగాణ రాజకీయాలు హైడ్రా చుట్టూ తిరుగుతున్నాయి. మూసీ పునరుజ్జీవం కోసం సీఎం రేవంత్ ప్రతిపాదనల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయంగా ఈ అంశంలో సవాళ్లు మొదలయ్యాయి. ఇదే సమయంలో హైడ్రా ఇప్పటి వరకు చేసిన కూల్చివేతలు ఇక చేపట్టనున్న కార్యాచరణ పైన కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేస్తామని స్పష్టం చేసారు.

రంగనాథ్ క్లారిటీ

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేసారు. గత రెండు నెలల కాలంగా నగరంలో హైడ్రా కూల్చివేతల అంశం సంచలనంగా మారింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ కూల్చివేతల పైన చేసిన వ్యాఖ్యల పైన రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. భవన నిర్మాణాలకు సంబంధించిన సంస్థల నుంచి అనుమతి తీసుకొని చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయమని వీ రంగనాథ్ ప్రకటించారు. ఇప్పటిదాకా హైడ్రా కూల్చేసిన నిర్మాణాలన్నీ అనుమతులు లేకుండా నిర్మించినవేనని చెప్పారు.

అందుకే కూల్చేసాం

చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో ప్రజలు నివసిస్తోన్న భవనాల జోలికి వెళ్లమని గతంలోనే చెప్పామని గుర్తు చేశారు. చెరువుల పక్కనున్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుందని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం జరుగుతుండడంతో కొనుగోలుదారులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. దుండిగల్, మల్లంపేట, అమీన్‌పూర్‌లో అనుమతులు ఇచ్చిన అనంతరం అవి ప్రభుత్వ స్థలాలని తెలిసి వాటిని రద్దు చేశారని, కానీ డెవలపర్లు నిర్మాణాలు చేపట్టి విక్రయించడంతో కూల్చివేశామని వివరించారు.

అనుమతులు ఇవ్వం

చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు ప్రభుత్వ విభాగాలు ఇకపై అనుమతులు ఇవ్వకుండా చూస్తామని, కొత్త నిర్మాణాలు రాకుండా నిఘా పెడతామని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరుగుతోందని, సమగ్ర వివరాల సేకరణ అనంతరం తదుపరి చర్యలుంటాయని రంగనాథ్ చెప్పారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో చెల్లుబాటయ్యే అనుమతులతో నిర్మిస్తోన్న భవనాలను ఇక నుంచి కూల్చేది లేదని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా చేపడుతోన్న నిర్మాణాల విషయంలో మాత్రం చట్ట ప్రకారం వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588